ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com


సుఖు అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 23 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 343 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 357 బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్



# రాజకీయ గళం కోల్పోతాం



- -ఉత్తరాది ముందు ద్వితీయ శ్రేణి పౌరులమైతాం
- -అడ్డుకోడానికి దక్షిణాది ఐక్య పోరాటం చేయాలి
- -మరో పాతికేళ్లు సీట్లు పెంచొద్దు
- -ఉన్న సీట్లతోనే పునర్విభజన.. రాష్ట్రమే యూనిట్
- -అక్కడి జనాభా ఆధారంగా సీట్ల హద్దులు
- -50% పెంచితే మాకు 33% సీట్లు ఇవ్వాల్సిందే
- -జనాభా ఆధారంగా పునర్విభజనకు వ్యతిరేకం
- -జేఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**చెన్నై, మార్చి 22 (అక్షరం న్యూస్):** "జనాభా దామాషా ప్రాతిపదికన పునర్విభజనను దక్షిణాది వ్యతిరేకిస్తోంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న ఈ పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల్లోని మనం రాజకీయ గళం కోల్పోతాం. ఉత్తరాది మనల్ని ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించి వేస్తుంది. అప్పుడు ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్ వంటి రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తాయి" అని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం దీనికి అంగీకరించకూడదని, దీనికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు, పార్టీలు, నేతలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పునర్విభజనపై అందరినీ ఏకతాటిపైకి తెచ్చిన స్టాలిన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ప్రధాని మోదీ మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి విధానాన్ని పాటించాలి. మరో 25ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎలాంటి మార్పు తీసుకురావద్దు. సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన చేపట్టాలి. సీట్లు పెంచవద్దు. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. 1976లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇలానే చేసింది. లేకపోతే, రాష్ట్రాల మధ్య రాజకీయ అసమతౌల్యాలు వచ్చేవి.

# రూ.100 కోట్లతో 'సాగర్'కు సొబగులు !



### పర్యాటక అభివృద్ధికి హెచ్‌ఎండీఏ మాస్టర్‌ప్లాన్
### ప్రపంచ స్థాయి ఏజెన్సీ కోసం గ్లోబల్ టెండర్లు

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** హైదరాబాద్ మహా నగర నడిబొడ్డున ఉన్న హుస్సేన్‌సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి పర్చేందుకు హెచ్ఎండీఏ సిద్ధమైంది. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)లో అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీ కోసం ఇప్పటికే గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. హుస్సేన్‌సాగర్ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ల్యాండ్‌మార్క్ ఆర్కిటెక్చర్, రవాణా మార్గాలు, వాణిజ్య, నివాస అభివృద్ధి, పర్యాటక అభివృద్ధి మొదలైన ప్రదేశాలను గుర్తించనుంది.

వీధుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ చర్యలు, రవాణ-ఆధారిత అభివృద్ధి, వినోద అంశాలు, పర్యాటక సౌకర్యాలు, స్మార్ట్ స్ట్రీట్ లైటింగ్ నిఘా, భద్రత, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ల్యాండ్‌స్కేప్ డిజైన్ తదితరాలను చేపట్టనుంది. నీటి పైపులు, మురుగునీటి లైన్లు, వర్షపునీటి డ్రెయిన్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తారు. హుస్సేన్‌సాగర్ చుట్టూరా రద్దీని తగ్గించడానికి ప్రత్యామ్నాయ కారిడార్లు

# "దావత్ ఏ ఇఫ్తార్"ను ఘనంగా నిర్వహించండి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం



**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి నేడు సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని కోరారు.

# కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో..

### మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. ఈరోజు(శనివారం) అసెంబ్లీ మీడియా పాయిట్‌లో బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు.. మాజీ మంత్రి హరీష్‌రావు మామ చాటు అల్లుడని ఎద్దేవా చేశారు. వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదని విమర్శించారు. వాళ్లతో తాము ఏం మాట్లాడతామని దెప్పిపొడిచారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్పుడు డమ్మీ మంత్రిగా ఉండే వారని విమర్శించారు. ఆయనను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కనీసం గుర్తు కూడా పట్టారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మెంటల్ పట్టినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పనులు గడ్కరీతో మాట్లాడి తాను చేపిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి



# నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్




# రుణమాఫీ రూ.2 లక్షల వరకే!

### అంతకన్నా ఎక్కువ ఉంటే మాఫీయే లేదు
### 25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ పూర్తి
### గత ప్రభుత్వం చేసిన మాఫీ 3500 కోట్లే: తుమ్మల

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):** రైతు రుణమాఫీకి సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. రూ. 2 లక్షల వరకు రుణం ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పామని, వారందరికీ పూర్తి చేశామని అన్నారు. రూ. 2 లక్షలకు పైన రుణం ఉన్న వారికి రుణమాఫీ ఉండదని చెప్పారు.



# 'యువ వికాసం'లో.. దళారుల ప్రమేయం ఉండొద్దు

### పథకానికి నిధుల సమస్య లేదు: భట్టి



# రాజకీయ గళం కోల్పోతాం

2001లో వాజ్‌పేయి సర్కారూ దానినే పాటించింది. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే చేయగలరా!?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇలా పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా చేపట్టాలని, నగరాలు, గ్రామాల జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్పు చేయాలని సూచించారు. 'ప్రొ రేటా' విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలిగిస్తుందని, రాజకీయ అంతరాలను పెంచుతుందని వివరించారు. ప్రొ రేటా విధానంలో సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుందని, ఒక్క సీటు కూడా కీలకంగా మారుతుందని, ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉందని గుర్తు చేశారు. అందుకే, ప్రొ రేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలను శిక్షించే విధానానికి కేంద్రం స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ నిర్మాణంలో 50 ఏళ్లపాటు అందించిన సేవలకు దక్షిణాదిని అభినందించాలని, మనకు కొంత వెనక్కి చెల్లించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణాదికి అవకాశమివ్వాలని అన్నారు.

లోక్‌సభలో 33 శాతం సీట్లు ఇవ్వండి

"లోక్‌సభలో ప్రస్తుతం 543 సీట్లున్నాయి. వీటిలో దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130 మాత్రమే. ఇది మొత్తం సీట్లలో 24 శాతమే. పునర్విభజన తర్వాత ఏర్పడే నూతన లోక్‌సభలో మాకు 33 శాతం సీట్లు ఇవ్వాలనేది దక్షిణాది రాష్ట్రాల డిమాండ్. పునర్విభజనతో 50 శాతం సీట్లను పెంచాలని బీజేపీ భావిస్తే.. 272 సీట్లు పెరుగుతాయి. అప్పుడు మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 815 అవుతుంది. ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం.. అంటే 272 సీట్లు ఇవ్వాలి. వీటిని దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలకు ప్రొరేటా ప్రాతిపదికన పంచవచ్చు. మిగిలిన సీట్లను ఉత్తరాది, ఇతర రాష్ట్రాలకు కేంద్రం తన అభిమతం మేరకు పంచవచ్చు" అని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. అనుకున్న దానికంటే దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గిస్తే అది దేశ రాజకీయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్యను పెంచాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు.

ఎక్కువ నిధులిస్తూ.. తక్కువ పొందాలా?

"దేశ ఖజానాకు మనం పెద్ద మొత్తంలో నిధులిస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి తమిళనాడు రూపాయి చెల్లిస్తే 29 పైసలే వెనక్కి వస్తోంది. అదే.. యూపీకి రూపాయికి రూ.2.73బీ మధ్యప్రదేశ్‌కు రూ.1.73బీ బిహార్‌కు రూ.6.06 వెనక్కి వస్తున్నాయి. కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి" అని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులను క్రమంగా తగ్గిస్తోందని తప్పుబట్టారు. జనాభాను నియంత్రించాలని 1971లో కేంద్రం నిర్ణయించినప్పటి నుంచీ దక్షిణాది రాష్ట్రాలు అమలు చేశాయని, ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. దక్షిణాదిని రాజకీయంగా కుదించే ఈ పునర్విభజనను అంగీకరించలేమని, అసమగ్ర పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా బీజేపీని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. దీనిపై దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

తదుపరి భేటీ హైదరాబాద్‌లో..

పునర్విభజన ప్రక్రియపై తమ రాష్ట్ర శాసన సభలో త్వరలోనే తీర్మానం ఆమోదిస్తామని, తమ తరహాలోనే మిగిలిన రాష్ట్రాల్లోనూ తీర్మానం చేయాలని సహచర ముఖ్యమంత్రులు, ఇతర నేతలకు రేవంత్ విజ్ఞప్తి చేశారు. పునర్విభజనపై తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తానని, పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడంపై అప్పుడు చర్చిద్దామని ప్రతిపాదించారు. ఈ పోరాటంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తానని, దక్షిణాదిలోని ప్రతి ఒక్కరూ హక్కుల రక్షణకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీ పడం

దక్షిణాది రాష్ట్రాల హక్కుల విషయంలో రాజీ పడబోమని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో జరిగిన సమావేశానికి హాజరైన సీఎం దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. "ఈ పుణ్యభూమి అంబేద్కర్ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్ల సమాఖ్య స్ఫూర్తిని, సామాజిక న్యాయాన్ని, సమాన హక్కులను పొందింది. రాజ్య విస్తరణ కాంక్ష, రాజకీయ ప్రయోజన ఆకాంక్షతో డీలిమిటేషన్‌ను అస్త్రంగా ప్రయోగించి వీటిని విచ్ఛిన్నం చేస్తామంటే మౌనంగా ఉండలేం. ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడం" అని స్పష్టం చేశారు. ఈ ధర్మ పోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టిందని, న్యాయం జరిగే వరకు, ధర్మం గెలిచే వరకు హైదరాబాద్ ఆకారం ఇస్తుందని పేర్కొన్నారు.

## నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (%ఉూా% ) పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జీపీఓగా నామకరణం చేసింది. మొత్తం 10,924 పోస్టులను మంజూరు చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేసింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అండగా నిలవడానికి ప్రభుత్వం కొద్దిరోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది.
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 5 లక్షల మందికి ఏకంగా 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనుంది. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగ యువత లబ్ధి పొందనున్నారు. ఈ పథకంలో భాగంగా ఒక్కో లబ్దిదారుడికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. తీసుకునే లోన్ అమౌంట్ బట్టి రాయితీ 60 నుంచి 80 శాతం వరకు వస్తుంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీనుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలు మంజూరు చేస్తారు.

# దశల వారీగా ఫీజు బకాయిలు చెల్లిస్తాం

**పదిహేను నెలల్లో రూ.829 కోట్లు చెల్లించాం**
**మరో రూ.1200కోట్లకు టోకెన్ నంబర్లు ఇచ్చాం**
**బీఆర్ఎస్ హయాం నాటి బకాయిలే 4341కోట్లు**
**ప్రస్తుతం రూ.5520కోట్లకు పెరిగాయి: మంత్రి సీతక్క**
**ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పండి: ఎమ్మెల్యే కూనంనేని**
**మేము సకాలంలోనే చెల్లించాం: ఎమ్మెల్యే హరీశ్‌రావు**



**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశల వారీగా చెల్లిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. గత 15 నెలల్లో రూ.829.12కోట్లను చెల్లించామని వెల్లడించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా శనివారం ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సీపీఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు. ఇప్పటికే రూ.1200కోట్ల చెల్లింపుల కోసం టోకెన్ నంబర్లు ఇచ్చామని, త్వరలోనే మరిన్ని బకాయిలు చెల్లిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.4,341కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ బకాయిలు రూ.5520.60కోట్లకు పెరిగాయని తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దని కాలేజీలను కోరామని, బకాయిలన్నీ దశలవారీగా విడుదల చేస్తామని పేర్కొన్నారు.

ఈ విషయమై హరీశ్‌రావు మాట్లాడుతూ నోట్ల రద్దు, కరోనా వంటి పరిస్థితులను ఎదుర్కొంటూనే బీఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలను సకాలంలో చెల్లించామని తెలిపారు. ఏటా జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో బకాయిలు చెల్లించేవారమని గుర్తు చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలు ఆగమైపోతాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన నాటికి రూ.1508కోట్ల మేర బకాయిలు ఉన్నాయని, ఏటా ఫీజులకు రూ.2300కోట్లు అవుతాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ఇదిలాగే కొనసాగితే కాలేజీలు మూతపడే పరిస్థితి వస్తుందన్నారు. ఫీజు బకాయిలను ఎప్పట్లోగా, ఎన్ని వాయిదాల్లో చెల్లిస్తారో చెప్పాలని సీపీఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, చిన్న కాలేజీలకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## 500 ఎస్‌హెచ్‌జీలకు ఫ్యాక్టరీలను అందిస్తాం: శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. తెలంగాణ రైజింగ్‌లో మహిళలకు అవకాశం ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. శనివారం శాసనసభలో మహిళా పారిశ్రామికవేత్తలపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు. సూక్ష్మ పరిశ్రమలను చిన్న పరిశ్రమలుగా, చిన్న పరిశ్రమలను మధ్యతరహా పరిశ్రమలుగా, మధ్య తరహా పరిశ్రమలను భారీ పరిశ్రమల స్థాయికి తీసుకెళతామని చెప్పారు. ట్రిలియన్ డాలర్ ఎకానమీని సాధించాలనేది కష్టతరమైన సాధన, కానీ అది తమ ప్రభుత్వ కల అని పేర్కొన్నారు.

ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామని, తొలి విడతలో 20 పార్కులు పెడతామని, రెండు, మూడేళ్లలో వీటి ఏర్పాటు పూర్తవుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో 500 స్వయం సహాయక సంఘా(ఎసహెచ్‌జీ)లకు ప్లాట్ ఆన్ కాంప్లెక్స్ విధానంలో ఫ్యాక్టరీలు కట్టి, వారి చేతికి ఇవ్వనున్నామని ఆయన పేర్కొన్నారు. ఫ్యాక్స్‌కాన్ ఫ్యాక్టరీలో 18-21 ఏళ్లలోపు అవివాహితులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలనే నిబంధన ఉందని, దీన్ని సడలించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీలోనూ 100 ఎకరాలు మహిళా పారిశ్రామికవేత్తలకు కేటాయించాలన్నారు.

# రూ.100 కోట్లతో 'సాగర్'కు సొబగులు !

రోడ్లు, వంతెనలు, ప్రజా రవాణా మార్గాలు, నడక మార్గాలు, సైకిల్ ట్రాక్‌లు తదితర ఈ మాస్టర్‌ప్లాన్‌లో పొందుపర్చనున్నారు. వివరణాత్మకంగా ఆర్కిటెక్చరల్ డిజైన్లను రూపొందించనున్నారు.

నాణ్యతలో రాజీపడం: అజితేష్ కొరుపోలు

హైదరాబాద్: హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన %ూూదీూ%, కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద తమ ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ %ూూదీూ% ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ భూమి పూజ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. కూకట్‌పల్లిలో గతేడాది ప్రాజెక్ట్‌ను లాంచ్ చేసిన మొదటి రోజే రూ.500 కోట్ల విలువైన అమ్మకాలను ఈ కంపెనీ సాధించింది. ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ మొత్తం 6.6 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 3, 3.5, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్లను కట్టబోతున్నారు. పట్టణాల్లోని కుటుంబాల అవసరాలను తీర్చే విధంగా ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్‌ను డిజైన్ చేశామని కంపెనీ సీఈఓ కొరుపోలు అజితేష్ అన్నారు. ఇళ్ల నాణ్యతలో రాజీపడమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాటాదారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## "దావత్ ఏ ఇఫ్తార్"ను ఘనంగా నిర్వహించండి

లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.

సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ తమ ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో..

వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలకు అబద్దాలతో బతకడం బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా హాస్పిటల్‌కు టెండర్లు పిలుస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలకు మెంటల్.. మైండ్ పనిచేయడం లేదని విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించాలని ఎద్దేవా చేశారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని చెప్పారు. కేసీఆర్ పదిలక్షల అబద్ధాలు ఆడారని విమర్శించారు. కేసీఆర్ మీద సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వాలని అన్నారు. దళితుడిని సీఎం చేయకపోతే తల తీసుకుంటానని ఆయన అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను తలతీసి ఇవ్వమని అడగాలని అన్నారు. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకోమని చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నారని విమర్శించారు. సభలో హరీష్‌రావు వేసిన ప్రశ్నే తప్పు అని చెప్పారు. ఏడేళ్ల నుంచి నారపల్లి బ్రిడ్జ్ కట్టలేక పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు

## 357 బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్

న్యూఢిల్లీ, మార్చి 22 : ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్స్ సర్వీసెస్ ట్యాక్స్ ఇంటెలిజెన్స్(డీజీజీఐ) విభాగం కొరడా ఝుళిపించింది. జీఎస్టీ రిజిస్ట్రేషన్, చెల్లింపుల్లో అవకతవకలకు, నిబంధనల అతిక్రమణకు పాల్పడిన సంస్థలకు చెందిన 357 వెబ్‌సైట్లను ఇప్పటిదాకా బ్లాక్ చేసింది. భారతదేశంలో ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గ్యాంబలింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న మరో 700 ఆఫ్‌షోర్ సంస్థలపై నిఘా పెట్టింది. అనధికార ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై ఇటీవల తీసుకున్న చర్యల్లో భాగంగా 2000 బ్యాంకు ఖాతాలు, రూ.4కోట్ల నగదును డీజీజీఐ అటాచ్ చేసింది. అలాగే, ఆఫ్‌షోర్ గేమింగ్ వెబ్‌సైట్లలో నగదు లావాదేవీలకు వినియోగిస్తున్న యూపీఐ ఐడీలకు అనుసంధానమైన 392 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసిన డీజీజీఐ రూ.122.05 కోట్లను అటాచ్ చేసింది. కాగా, విదేశాల్లో ఉంటూ నకిలీ బ్యాంకు ఖాతాల ద్వారా భారతీయుల నుంచి డబ్బు వసూలు చేస్తున్న సద్గురు, మహఖాల్, అభి247 తదితర ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లకు చెందిన ముగ్గురిని డీజీజీఐ ఇటీవల అరెస్టు కూడా చేసింది.

## రుణమాఫీ రూ.2 లక్షల వరకే!

శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ, "రైతుల అప్పులు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మా ప్రభుత్వం రుణమాఫీ నిర్ణయం తీసుకుంది.

రుణమాఫీపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. అదేంటంటే.. రూ.2 లక్షల వరకే రుణమాఫీ. దీనికి సంబంధించి 25 లక్షల కుటుంబాల లెక్కలు మా దగ్గరకు చేరాయి. వారికి రూ.20,616 కోట్ల మాఫీ నిధులు జమ చేశాం. రూ.2 లక్షలకుపైన రుణమాఫీ లేదు" అని అన్నారు.

## 'యువ వికాసం'లో.. దళారుల ప్రమేయం ఉండొద్దు

**హైదరాబాద్, మార్చి 22 (అక్షరం న్యూస్):**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రాజీవ్ యువ వికాసం' పథకంలో మధ్య దళారుల ప్రమేయం ఉండొద్దని, ఈ విషయంలో అధికారులు ఎక్కడికక్కడ కట్టడి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. యువత జీవితాల్లో మార్పును తీసుకురావడానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. శనివారం ఆయన అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి రాజీవ్ యువ వికాసం పథకంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 59 వేలకుపైగా ఉద్యోగ నియామక పత్రాలను అందించామని, ఉద్యోగాలు రాని యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఈ పథకం అమలు విషయంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పథకాన్ని ప్రారంభించడానికి ముందే.. నిధులను సమీకరించుకున్నామని, ఈ దృష్ట్యా నిధుల కొరత అన్న సమస్య ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు. బ్యాంకు రుణాలతో కలుపుకొని ప్రభుత్వం రూ.9 వేల కోట్ల వరకు ఈ పథకం కోసం పెట్టుబడి పెడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖలను సమన్వయం చేస్తూ.. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి 'రాజీవ్ యువ వికాస్ మిషన్'ను ఏర్పాటు చేస్తున్నామని, ఈ మిషన్ బాధ్యతలను సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగిస్తామని చెప్పారు. శాఖల వారీగా ఈ పథకాన్ని పర్యవేక్షించడానికి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించుకోవాలని చెప్పారు. పథకానికి సంబంధించి ఏప్రిల్ 5లోగా దరఖాస్తుల స్వీకరణను పూర్తిచేసి, జూన్ 2 నుంచి 9 వరకు లబ్ధిదారులకు పథకం పత్రాలను అందజేస్తామన్నారు. యూనిట్లు పొందిన యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నారు.

# ఎర్నాకుళం లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఐలు) సౌత్ జోన్ కౌన్సిల్ సమావేశం





**కేరళ / ఎర్నాకుళం / మార్చ్ 22 / అక్షరం న్యూస్ -**

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఐలు) సౌత్ జోన్ కౌన్సిల్ సమావేశం శనివారం ఎర్నాకుళం లో జరిగింది. ఈ సమావేశానికి కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మరియు అంద్రప్రదేశ్ ల నుండి మొత్తం 85 మంది సభ్యులకు గాను 65 మంది హాజరయ్యారు. 2024 కు సంబంధించి పై రాష్ట్రాలలో సుమారు 32,000 సభ్యత్వాలు పూర్తి చేసి డబ్బులు జమ చేసారు. ఈ సమావేశానికి ఐలు వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. సీ. పీ. ప్రమోద్ సమావేశ ఉద్దేశాన్ని వివరిస్తూ ఆహ్వానం పలికారు. ఐలు ఆల్ ఇండియా కార్యదర్శి పీ వి సురేంద్రనాథ్ ఆయా రాష్ట్రాలలో చేసిన కార్యక్రమాల రిపోర్టులను ప్రవేశ పెట్టారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు వెంటనే ఎన్నికలు జరపాలని కోరుతూ తీర్మానం ఆమోదించడం జరిగింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా మన్నన్ కుమార్ మిశ్రా ఎన్నికను రద్దు చేసి రాష్ట్రాల బార్ కౌన్సిల్స్ ఎన్నికలు జరిగాక బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఐలు బలం పెంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు, చేయాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు మనోజ్, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు చంకీ రాజ్, ఈ. కె. నారాయణన్ కేరళ అడ్వకేట్ జనరల్ గోపాల కృష్ణ కూరూప్ పాల్గొన్నారు..సౌత్ జోన్ కౌన్సిల్ నూతన కన్వీనర్ గా సీ. పీ. ప్రమోద్ ఎన్నికయ్యారు .

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

## PDSU రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ

**భద్రాద్రి కొత్తగూడెం, భద్రాచలం మార్చి**

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి. 23 భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతిని జయప్రదం చేయండి. పీడీఎస్యూ నూతన డివిజన్ కమిటీ ఎంపిక, పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ. భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం సాయి డిగ్రీ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ జీవిత పాఠ్యాంశాన్ని మరణ సందేశాన్ని విద్యార్థుల్లో కి తీసుకొని వెళ్లేందుకు పి డి యస్ యూ ఆధ్వర్యంలో మునిగల శివప్రసాద్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు



చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సెమినార్ అనంతరం భద్రాచలం డివిజన్ నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీతో పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ప్రమాణస్వీకారం చేయించారు.

భద్రాచలం నూతన డివిజన్ కమిటీ ఎన్నిక

మునిగేలా శివ ప్రశాంత్ డివిజన్ కార్యదర్శి.

గండుగుల రామ్ చరణ్ డివిజన్ అధ్యక్షుడుయం. భూమిక డివిజన్ సహాయ కార్యదర్శి 4.కె అక్షయ్ కుమార్ డివిజన్ ఉపాధ్యక్షుడుపందు కోశాధికారి

సభ్యులు: డి. సరయుకె. నాజీనా ,మౌనికఎస్ కె. రజన నవీన్ , సంజు హేమంత్ . ఈ కార్యక్రమంలోవిద్యార్థిని లు , విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి..

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్
### సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై జనరల్ బాడీ సమావేశం ఈవో కి వినతి పత్రం

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 22/ అక్షరం న్యూస్ :**

భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించని నేపథ్యంలో పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ఇచ్చే అరకొర జీతాలు కూడా సమయానికి రాకపోవడం వల్ల అనేక చోట్ల అప్పులు చేసి ఇప్పుడు అప్పులు కూడా పుట్టే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై అధికారులు ప్రభుత్వం జోక్యం చేసుకొని వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. అలాగే ఈ పెండింగ్ వేతనాలు విడుదల తోపాటు గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారికి పని భద్రత కల్పించాలని అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని పెన్షన్లు మంజూరు చేయాలని ఏజె రమేష్ కోరారు. కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమం పథకాలన్నీ కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తారీఖున హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ వేతనాలు విడుదల చేయకపోతే ఏప్రిల్ 2వ తేదీ నుంచి అనివార్యంగా కార్మికులు సమ్మెలోకి వెళ్ళవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వారి



వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి అధ్యక్షత వహించగా పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు, చందు,శ్రీనివాస్, చెన్నకేశవులు, సాయి ,ప్రేమ్ కుమార్, లక్ష్మణ్ ,వరరాజు , మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కత్తి శీను, ఆదినారాయణ , కృష్ణ ,భాను ,విజయ ,పీ రమ్మ, అనసూయ, అనేకమంది కార్మికులు పాల్గొన్నారు

# మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు.



## బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 22 /అక్షరం న్యూస్ -**

ప్రేమ, కరుణ, శాంతి, సహనం, దాతృత్వం, క్రమశిక్షణ, సమానత్వం, సోదరభావం, ధార్మిక చింతనల ప్రతిరూపం పవిత్ర రంజాన్ అని నియమ నిష్టలతో ఉపవాసాలు పాటిస్తూ విశ్వమానవ కళ్యాణం కోసం విశ్వప్రభువును ప్రార్థించే ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ పవిత్ర ఉపవాస వ్రతం అని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకుబాపున అనుదీప్ అన్నారు. శనివారం చుంచుపల్లి మండలం పెనుగడప మదీనా మజీద్ లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భన్ని పురస్కరించుకొని అనుదీప్ మాట్లాడుతూ మానవాళిని సకల చెడులకు దూరంగా ఉంటూ మంచి పనులు చేస్తూ ఉత్తను నైతిక విలువలు కలిగి మంచి మనిషిగా మలచి మానవతా విలువలు కలిగిన సత్ సమాజ నిర్మాణం కోసమే ఈ రంజాన్ఉపవాసాలు, సమాజం లోని బీదసాదల పట్ల సానుభూతి వహించడం. ఆగర్భ శ్రీమంతులు సైతం ఈ ఉపవాసాలు పాటించడం ద్వారా ఆకలి అంటే ఏమిటో అనుభవ పూర్వకంగా తెలుసుకుని సమాజం లోని బీదసాదల పట్ల సానుభూతి వహించడం, వారిని ఆదుకోవడం, దైవం తనకు ఇచ్చిన దాంట్లో వారి హక్కులను చెల్లించే గుణాన్ని అలవర్చుకునేలా చేయడం దీని ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు హైమద్ కట్ట



వీరభద్రం కలకోటి ఐలయ్య , మన్నె రమేష్, ముజ్జు, మత పెద్దలు ఖలీల్ మియా, షబ్బీర్, గోరే బాబూ, నసీరుద్దీన్, యాకుబ్ , అస్గర్ ,హలీం మియా , సుభాని ,యాకూబ్ ,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందు పై సమీక్షా సమావేశం.





**హైదరాబాద్ / మార్చ్ 22/అక్షరం న్యూస్ -**

ఈ నెల 25 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇవ్వబోయే ఇఫ్తార్ విందు కు నేడు అసెంబ్లీ హాల్ యందు ఇఫ్తార్ కై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిటీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ గార్ల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. లాల్ బహదూర్ స్టేడియం లొ జరిగే ఇఫ్తార్ విందు విజయవంతం చేస్తూ అలాగే రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గలలో ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ లలో ముస్లిం సోదరులు అందరూ పాల్గొనాలని సమీక్షా సమావేశంలో లో నిర్ణయిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ మైనారిటీ చైర్మన్లు అజ్మాతుళ్ళ హుస్సేని, ఫహీమ్ ఖురేషి., కుశ్రో పాషా., రియాజ్., అమీర్ అలీ., ఉబెధుల్లా కొత్వాల్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, వరంగల్ జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు .



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 22/ అక్షరం న్యూస్ :**

శ్రీరామనవమి మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం రోటరీ క్లబ్ తరపున మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు భద్రాచలం రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు. భద్రాచలంలో శనివారం ఆర్డీవో అధ్యక్షతన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు ప్రభాకర గుప్త, కమింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ ప్రస్తుత క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శ్రీరామనవమికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ రోటరీ సంస్థ తరపున 12000 చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేసి తామే వంతు సేవ చేస్తామని ఆర్డిఓకు తెలిపారు. రోటరీ క్లబ్ తరపున గత 15 సంవత్సరాల నుండి శ్రీరామనవమికి మజ్జిగ ప్యాకెట్లు మరియు ముక్కోటికి మిర్యాల పాలు పంపిణీ చేస్తున్నామని ఆర్డిఓ కి తెలియపరచడం జరిగింది

## బీరప్ప, మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణ



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 22/ అక్షరం న్యూస్ :**

ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణ, మాజీ సర్పంచ్ జైహింద్ రావ్ అన్నారు. శనివారం మణికొండ బీరప్ప, మల్లన్న స్వామి ఆలయంలో హెూమం, సత్యనారాయణ వ్రతం పూజలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణ, మాజీ సర్పంచ్ జైహింద్ రావులు నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మణికొండ కురుమ సంఘం అధ్యక్షులు బుద్దోలు ముత్యాలుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఆ భగవంతుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్‌కు కరెంటు ఇవ్వవద్దు

### మాదారం గ్రామస్తుల విన్నపం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 22:**

మండలంలోని మాదారం గ్రామ శివారు నుండి ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో ఉన్న క్రషర్కు ఎట్టి పరిస్థితుల్లో కరెంటు సాంక్షన్ ఇవ్వొద్దు..మహా ప్రభో అంటూ మాదారం గ్రామస్సులు, రైతులు ముక్త కంఠంతో శనివారం కరెంటు సాంక్షన్ విషయంలో తలెత్తిన సమస్యను తెలుసుకోవడానికి వచ్చిన ట్రాన్స్కో ఏడి అనిల్ కుమార్ తో మొరపెట్టుకున్నారు. క్రషర్ పేలుళ్లకు ఇళ్లు దెబ్బతినడంతో పాటు వ్యవసాయ బోర్లు వట్టిపోతాయని, పంట పొలాల్లో చిన్న చిన్న రాళ్లు పడి పంటలు దెబ్బతింటాయని రైతులు ఏడికి తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుడి రాంరెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, కోట సమ్మయ్య, రాజేందర్, ఉ మ్మగోని రాజు, హరీష్, కేతావత్ శీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి నూతన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

**చొప్పదండి /కరీంనగర్,మార్చి 22 (అక్షరం న్యూస్)**

చొప్పదండి ఎస్సై గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మామిడాల సురేందర్ ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలకు పాలభిషేకం ...

## బి.సి, మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా పాలభిషేకం చేసిన ఐఎన్టియుసి నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 22/అక్షరం న్యూస్ –**

ది.22/03/2025 న కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మరియు మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం చేసిన కొత్తగూడెం ఏరియా ఉద్యోగులు మరియు ఐఎన్టియుసి ,నాయకులు, కార్యకర్తలు, రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ కేంద్ర నాయకులు రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ సంక్షేమ పథకాలు, ప్రవేశ పెడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం చేయలేని విధంగా బి.సి మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం తో ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వాన్ని పంపినందుకు కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల తరపున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్మిక సామాజిక సంక్షేమ కార్యక్ర మాలు సింగరేణి కార్మికుల భవిష్యత్తు కు ఎంతో దోహదపడతాయని కార్మికుల హక్కుల పరిరక్షణకు తాము నిరంతరం పాటుపడుతూ ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా ముందు ఉంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమం లో ఐఎన్టియుసి నాయకులు,ఎస్.కె గౌస్, భీముడు,బుటిక రాజేశ్వరరావు,చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె. నటరాజ్, ఏం అశోక్, పోశం శ్రీనివాస్, ఎం కొమురయ్య, కే కుమార్ సి



హెచ్ పి, కొప్పుల కుమార్, ఎస్డి.యాకుబుద్దీన్, సూపర్వైజర్స్ వై రవి, బి.వెంకట్రావు, యు రమేష్ బాబు,నాయకులు బి.గోపాల్, సముద్రాల శ్రీనివాస్, జీవీఎల్ శ్రీనివాస్, నాగుల శంకర్, కేజీ శ్రీనివాస్, ప్రభాకర్,బాబుద్దిన్, శ్రీనివాస్, ఖాజా పాషా, రాజయ్య, జయరాజ్, సత్యనారాయణ, బెల్లంకొండ, బి శ్రీనివాస్, రమేష్ టి, నరసింహారావు, రాంధాని, తిరుపతి, హనీఫ్, మోహన్, కృష్ణ, అల్తాఫ్, రాజ్ కుమార్, బండి సంపత్, మోహన్లాల్, సత్తి శివరాం, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

## అధికారులతో సమీక్షలో కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర






**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 22/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ను సమస్యలు లేకుండా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా త్రాగునీటి వనరులు, వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్ ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వన మహోత్సవంలో గల టార్గెట్స్ ప్రకారము మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ, రాబోవు సంవత్సరంలో టార్గెట్స్ ప్రకారం నర్సరీల పెంపు, వివిధ వార్డులలో వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు రిపైర్స్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణలపై చర్యలు, కోర్టు కేసులు, నూతన బడ్జెట్ ప్రతిపాదనలు, బ్యాలెన్స్, చెల్లింపులు, ఆడిట్ అభ్యంతరాలు, బ్యాంక్ లింకేజ్ ఇందిరా మహిళ శక్తి స్కీమ్, వివిధ టార్గెట్స్, నూతన సంఘాల ఏర్పాటు మరియు స్వచ్ఛ సర్వేక్షన్-2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తేవాలని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డిఈఓలు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము కార్మికుల హక్కులను అణచివేస్తుంది

**-కార్మికులపై ప్రభుత్వ మొండి వైఖరి కి**
**-చొప్పదండి లో జరిగిన హమాలీ కార్మికుల నిరసన కార్యక్రమంలో**
**-సీఐటీయూ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక**

**చొప్పదండి/ కరీంనగర్,మార్చి 22 (అక్షరం న్యూస్)**

చొప్పదండి మండల కేంద్రంలో హమాలి కార్మికులు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్,చొప్పదండి మండల నాయకులు గంగిపల్లి కుమార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ధర్నాకు పర్మిషన్ ఇచ్చి సిఐటియు నాయకులను, అసంఘటిత కార్మికులను ఇంటి వద్ద అక్రమ అరెస్టులకు పాల్పడడం చాలా దుర్మార్గం అని, గతంలో కేసీఆర్ ప్రభుత్వం ధర్నా చౌక్ ని ఎత్తివేస్తే ఈ ప్రభుత్వం ధర్నాలకు అనుమతులు ఇచ్చి అక్రమ అరెస్టులు చేయడం జరుగుతున్నదని, అంటే కార్మికుల యొక్క హక్కులను గొంతులను అణచివేసే ప్రయత్నం చేస్తుందే తప్ప , ప్రజా సంక్షేమం పట్ల వారికి చిత్తశుద్ధి లేదని ఈ అరెస్టుల ద్వారా తెలుస్తున్నదని, నోటితో ప్రజాపాలన నొసలితో నిర్బంధ పాలన అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాబోయే రోజుల్లో మీరు అసంఘటిత రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో మీ ప్రభుత్వాన్ని ఎక్కడికి అక్కడ




ఎండగట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు గంగిపల్లి కుమార్, కనుకయ్య,శేఖర్,శ్రీనివాస్, శంకరయ్య,కొమురయ్య,మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు....

**-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి. .**
**- బత్తుల వెంకటేశ్వర రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, మార్చి 22(అక్షరం న్యూస్):**

భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదకద్రవ్యాలు గంజాయి లాంటి మతపదార్థాలకు బానిసలు కావొద్దు అని మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని లిపినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డిలి ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్స్ దుర్వినియోగం ఒక పెరుగుతున్న సమస్యగా మారిందని ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తున్న దాన్ని యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా నేరాల పెరుగుదలకు కూడా నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నారని చెప్పారు వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని ఆయన పిలుపునిచ్చారు, ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణికా ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని ఒకసారి అలవాటు అయితే అది వ్యసనంగా మారుతుంది అని మత్తుకు బానిసలు కావద్దని యువతకు ప్రతి ఒక్కరికి ఆయన సూచించారు,

# చెరువులో చేపలు పడుతున్నారని... చెట్టుకు కట్టేసి...

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 22:**



చెరువులో చేపలు పడుతున్నారని ఐదుగురు యువకులను చెట్టుకు కట్టేసిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన కొందరు కూలీలు గ్రామ శివారులోని అయిల్ కంపెనీలో పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. మధ్యాహ్న సమయంలో గ్రామ శివారులోని ఆనకుంట చెరువులో అయిల్ కంపెనీలో పని చేసే బీహార్ కు చెందిన ఐదుగురు యువకులు చేపలు పట్టేందుకు వెళ్లారు. దీంతో చేపలను సంరక్షిస్తున్న గుత్తేదారులు వారిని దొంగలుగా భావించి తాడుతో చెట్టుకు కట్టేశారు. ఇటీవల వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్లు అపహరణకు గురవుతుండడంతో వీరి పనేగా భావించి చెట్టుకు కట్టేసి ఫోటోలు తీసి గ్రామ వాట్సాప్ గ్రూప్లో పోస్ట్ చేశారు. అదే అయిల్ కంపెనీలో పని చేసే స్థానికులు వారిని గుర్తించి, వారు భీహర్ కు చెందిన కూలీలని, దొంగలు కారాని, సరదగా చేపలు పట్టేందుకు వెళ్లారని తెలుపడంతో వారిని వదిలేశారు. బీహర్ కూలీలకు తెలుగు రాకపోవడం. గుత్తేదారులకు హిందీ రాకపోవడం వల్లనే ఇలాంటి సమస్య తలెత్తింది

# పేదలందరికి సంక్షేమ పథకాలు అందించాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 22:**


అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులతో పాటు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, అన్ని రకాల పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నిడిగొండ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాల పేరుతో కాంగ్రెస్ అదికారం చేపట్టి 15 నెలలు గడచినప్పటికీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నామాల గిరి, వంగాల ఎల్లేష్. పూస నర్సింహులు. తూడి ఐలయ్య, బండారి మాదగిరి, గోపగాని వెంకటేశ్వర్లు, మేకల యాదగిరి, లింగాల రవి. ఓర్సు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్యన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే




**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 22/ అక్షరం న్యూస్ :**



విద్యార్థులు చదువుతో పాటు మన సాంప్రదాయం, సంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ పెంచుకోవాలని ఆర్యన్ స్కూల్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రగతి కాలనీలోని ఆర్యన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు సంస్కృతిక నృత్యాల ప్రదర్శన నిర్వహించారు. ఇది ఉపాధ్యాయులను విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి సీనియర్ అడ్వకేట్ రాధిక ఠాకూర్,డైరెక్టర్ రమాదేవి మహేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ సచిన్ జైస్వాల్, టీచర్స్ ప్రియాంక కులకర్ణి, రేఖ,వాణి,ముక్త, దీపిక, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కొలిమికుంట లో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**చొప్పదండి/ కరీంనగర్, మార్చి 22( అక్షరం న్యూస్)**

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మండల కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వ పరంగా వారికి తగిన సహాయాన్ని అందచేసేలా కృషి చేస్తామన్నారు. ఈ యొక్క పరిశీలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, తోడేటి డేవిడ్, కడారి శంకర్, చుప్ప శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్,రమణ రెడ్డి, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, దొంగరిరమేష్, మారం శ్రీనివాస్, కూకట్ల తిరుపతి, నల్లాల అఖిల్,సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,ఎండి రజాక్, విద్యాసాగర్, కల్లెపెల్లి అజయ్ బాబు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్స్13వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న... టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరం లో స్మార్ట్ కిడ్స్‌స్కూల్ స్థాపించి 13 సంవత్సరాలు అవుతున్న సందర్భం గా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, స్మార్ట్ కిడ్స్ ఇలాంటి వేడుకలు మరెన్నో చేసుకోవాలని టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పొంగులేటి, మువ్వా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిత్యం

# ప్రజలకు అందుబాటులో ఉండాలి

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 22 (అక్షరం న్యూస్)**

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ కార్ సిబ్బందితో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోలింగ్ కార్ విధులు నిర్వర్తించే సిబ్బందితో ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ప్రాంతంలో రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 ఫోన్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ తమ విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని తెలిపారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ ఆర్ ఎస్ రాయితిని సద్విని చేసుకోండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుదారులు చెల్లించాల్సిన రుసుంలో ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఎల్ ఆర్ ఎస్ లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరుతో గడువు ముగియనున్నందున ధరఖాస్తుదారులు త్వరపడాలని అన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి నిర్ణీత రుసుం చెల్లించినట్లయితే వె%శీ% టనే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ ప్రసాద్ , పట్టణ ప్రణాళికా విభాగం అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయండి...
### అదనపు కలెక్టర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. శనివారం పురోగతిలో ఉన్నవివిధ అబివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ శివారులో పశువధ శాల భవన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. అనంతరం 39 వ డివిజన్ ఖాజిపల్లి లో నిర్మాణం లో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. తరువాత 29 వ డివిజన్ బాపూజీ నగర్ ప్రదాన రహదారి లో కొనసాగుతున్న నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీటి కొరత రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశి%శీ%చారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ ఇ షాభాజ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## వడగండ్ల వర్షానికి పంటలు పరిశీలన చేసిన వ్యవసాయ అధికారులు



**పెద్దపల్లి రూరల్ మార్చ్ 22 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలంలో పలు గ్రామాల్లో కురిసినటువంటి అకాల వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు. ముత్తారం, రాంపల్లి, హనుమంతుని పెట్,భోజన్నపేట్,చీకు రాయి,పెద్ద బొంకూర్, గ్రామాలలో అకాలంగా కురిసిన వడగళ్ళ వర్షానికి నష్టపోయినటువంటి వరి మొక్కజొన్న పెసర నువ్వు కూరగాయల పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు , వ్యవసాయ విస్తీర్ణాధికారులు. దాదాపుగా 1300 ఎకరాలలో వరి, 291 ఎకరాలలో మొక్కజొన్న పంట కూరగాయ పంటలు, పెసర,నువ్వు పంటలు నష్టపోయినట్టు పేర్కొన్నారు.

## ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను నడిపితే చర్యలు తప్పవు ఎస్సై దీకొండ రమేష్




**ఓదెల/ పెద్దపల్లి మార్చి 22(అక్షరం న్యూస్)**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఓదెల గ్రామంలో ఆటో డ్రైవర్లకు ధ్రువీకరణ పత్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల అందరిని సమావేశపరిచి రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని సరియైనటువంటి పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ నంబర్ ప్లేట్ లేని వాహనా లు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు తప్పకుండా ఆటో డ్రైవర్లు యజమానులు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని లేని ఎడలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు అదేవిధంగా ఓదెల గ్రామంలో వివిధ కూడలిలో ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుగుణంగా స్పీడ్ బ్రేకర్లను వేయించి వాహనాలు స్పీడ్ గా వెళ్లకుండా నివారణకు చర్యలు తీసుకున్నారు గ్రామం నడి బొడ్డులో వాహనాలు స్పీడ్ గా వెళితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అది గ్రహించి స్పీడ్ బ్రేకర్లు వేయించడం జరిగిందని దీన్ని గ్రామ ప్రజలు వాహనదారులు గమనించి రోడ్డు నియమ నిబంధనలు పాటించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు లేనిపక్షంలో వాహనాల యజమానులపై డ్రైవర్ల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ దీకొండ రమేష్ హెచ్చరించారు

# గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### .... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ... ప్రైవేట్ ఆసుపత్రుల శ్రీ వైద్య నిపుణులతో సమావేశం

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 21 అక్షరం న్యూస్**

నిబంధనలకు విరుద్ధంగా గర్భస్థ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి హెచ్చరించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలో మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్-1971 ప్రకారం అనుమతి పొందిన( అక్రీడేషన్ ) ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క స్త్రీ వైద్య నిపుణులకు సమీక్ష సమావేశంను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి నిర్వహించారు. జిల్లాలో 12 ఆసుపత్రులకు మాత్రమే అనుమతి ఉన్నది. అందులో ఒకటి ఈ మధ్యనే సీజ్ చేశారు. ఈ చట్ట ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి ఇచ్చారు. గర్భవతి ప్రాణంకు ప్రమాదం అయినప్పుడు, గర్భవతికి మానసిక మరియు శారీరక ఆరోగ్యం కు హాని ఉన్నప్పుడు, అంగవైకల్యం గల బిడ్డ పుట్టే అవకాశం ఉన్నప్పుడు, బలత్కారానికి గురి అయి, గర్భం దాల్చినచో, కుటుంబ నియంత్రణ పద్ధతులు ఫెయిల్ అయినప్పుడు మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి కలదు. ఈ ఆసుపత్రులు తగిన రికార్డ్స్, రిపోర్ట్స్ నిర్వహణ చేయాలి. గర్భస్రావం పొందిన మహిళ యొక్క వివరాలను బహిర్గతం చేయరాదు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ( అమెండ్ మెంట్ ) 2021 ప్రకారం గర్భస్రావాలు చేయుటకు గర్భకాలంను 20 వారాల నుండి 24 వారాల వరకు




పెంచారు కానీ ఇద్దరు స్త్రీ వైద్య నిపుణుల అనుమతి (కాన్సెంట్ ) ఉండాలి అని అన్నారు. ఈ చట్టం ప్రకారం వివాహం అయిన వారికి, కాని వారికి కూడా గర్భస్రావం చేయవచ్చు కాని మేజర్ అయి వుండాలి. మహిళ మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేనపుడు గార్డియన్ ల యొక్క అనుమతి తీసుకోవాలి. పై కారణాలు కాకుండా మరియు గర్భస్థ శిశువు లింగ ఎంపిక చేసిన లేదా వారికి గర్భ స్రావం చేసిన యెడల చట్ట ప్రకారం శిక్షా అర్హులు అవుతారని హెచ్చరించారు. ప్రతి నెల సంబంధిత రిపోర్టులు కార్యాలయంకు పంపించాలి అని అన్నారు.

# మేడిపల్లి సెంటర్ ఆటో యూనియన్‌లో వివాదం..

### రెండు లక్షల నిధులపై పోలీసులకు ఫిర్యాదు





**జ్యోతి నగర్. ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ కు చెందిన ఆటో యూనియన్ గత లో ఉన్న కార్యవర్గం వద్ద నిల్వ ఉన్న సుమారు రెండు లక్షలు ఇవ్వడం లేదని కొత్త ఎన్నికైన కార్యవర్గం ఆధ్వర్యంలో శనివారం ఆటోలు బంద్ పాటించి నిరసన తెలిపారు. అంతేకాక మేడిపల్లి రోడ్డు నుండి ఆటోలు ర్యాలీగా తరలివచ్చి ఎన్ టి పి సి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, 2023బి 24 కు చెందిన కార్యవర్గం అధ్యక్షులు శంకర్ ప్రధాన కార్యదర్శి తాజ్, కోశాధికారి బోరే నగేష్ లు అప్పుడు జరిగిన కొత్త సభ్యులు మెంబర్షిప్ కోసం వచ్చిన డబ్బులతో పాటు సభ్యుల నుండి నుండి వసూలు సుమారు రెండు లక్షల రూపాయలు ఇవ్వకుండా దాటవేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కొత్తగా ఎన్నికైన సత్యనారాయణ, రేవల్లి లక్ష్మణుల ఆధ్వర్యంలో సుమారు 70 ఆటో డ్రైవర్లు ఆటోలతొ ర్యాలీగా వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ ఆటో డ్రైవర్ల యూనియన్లతో చర్చించి కేసు విచారణ జరుగుతున్నట్లు తెలిపారు.

## రామగుండం నియోజకవర్గాన్ని
# టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలి
### అసెంబ్లీలో ప్రస్తావించిన శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

రామగుండం నియోజకవర్గం పరిశ్రమలకు, ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు ఈ మేరకు అసలే అసెంబ్లీలో ఎమ్మెల్యే ఈ విషయాలను ప్రస్తావించారు. రామగుండం నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును వద్ద నిరంతరం 5 టీఎంసీల నీరు ఉంటుందని అన్నారు ఇదే ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారులిలిఅంతేకాకుండా రాముని గుండాల గుట్ట, త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది పరీవాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయన్నారు. మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7 %బాజ్రూ%బొగ్గు గనిని మైనింగ్ టూరిజం గా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం మూసివేశారన్నారు. దానిని యధావిధిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పారా గ్లైడింగ్, హట్ బెలూన్స్, మైనింగ్ టూరిజం టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నది ప్రాంతంలో బోటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కోరారు. ప్రతి అసెంబ్లీ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఈ ప్రాంత సమస్యలను అభివృద్ధిపై ప్రస్తావించడం విశేషం.



# తు ర్కపల్లి లో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-22(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామం లో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు... గ్రామ పంచాయితీ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ చేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు... అసెంబ్లీ లో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్మండల ఉపాధ్యక్షులు నాగరాజు మాదిగ, మాజీ సర్పంచులు నాయకులు అంకని భాను మాదిగ, కాశోల్ల దుర్గాప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ మాదిగ , నాయకులు ఎల్ల%శీ% మాదిగ, బాలయ్య మాదిగ, రాజనర్సు మాదిగ,రంజిత్ మాదిగ , లింగం మాదిగ, చిన్న బాలయ్య మాదిగ,దేవదాస్ మాదిగ, నర్సి%శీ%గం మాదిగ , శేఖర్ మాదిగ,ప్రవీణ్ మాదిగ, అర్జున్ మాదిగ, సుమన్ మాదిగ, కృషహరి మాదిగ తదితరులు పాల్గొన్నారు..

### 3వ డివిజన్ (జంగాలపల్లి)లోని డబుల్ బెడ్ రూంల ముందు

# ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి నెంబర్లు,ఇంటి పట్టాలు ఇవ్వాలి

### వేల్పుల కుమారస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు.






**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

సిపిఎం ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయం వద్ద శని వారం ధర్నా నిర్వహించి అనంతరం ఇన్చార్జి కమీషనర్ అరుణ శ్రీ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2023 వ సంవత్సరంలో భూ పోరాటం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 3వ డివిజన్ జంగాలపల్లి లోని డబుల్ బెడ్ రూం ల ముందు ఉన్న ప్రభుత్వ స్థలంలో 60 మంది పేదలు ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నారు. వారికి ఇంటి నెంబర్లు లేకపోవడంతో కరెంట్, మంచినీరు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు కట్టుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోతున్నాఆ హామీనీ అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి నెంబర్లు ఇవ్వాలని, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేసవి కాలం ప్రారంభం అయిన సందర్భంగా నీటిసమస్యలు ఎదురైనాయని ఈ సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్ ల ద్వారా మంచి నీరు తప్పించాలని విజ్ఞప్తి చేశారు.

అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు.లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సుందరయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు మండల రాజయ్య, మేకల దీప, బి.మహేశ్వరి, టి.సుజాత, ఎన్.బాలకృష్ణ లతోపాటు కాలనీ వాసులు ఉషాశ్రీ, రాజ్యలక్ష్మి,మంజుల,రామ,రజియా సుల్తానా,వాసవి, భాగ్యలక్ష్మి,సుగుణ, శంకరమ్మ,ఇంద్ర, వాణి,లక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి కళాశాలలో సేవ్ ద వాటర్ సేవ్ ద నేచర్ పై వ్యాసరచన పోటీలు




**పెద్దపల్లి టౌన్ మార్చి 22 అక్షరం న్యూస్**

నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి ఆధ్వర్యంలో శనివారం రోజున గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాల్గొని ముందుగా విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది వ్యాసరచనలో స్వర్ణలత బీకాం ఫస్టియర్ ప్రధమ సహస్ర బీటీబీసీ ఫైనల్ ఇయర్ ద్వితీయ ఏం రాణి బి జెడ్ సి తృతీయ బహుమతులు గెలుపొందారు ఉపన్యాస పోటీలో కే.మంగ బీకాం సీఏ ఫైనల్ ఇయర్ ప్రథమ బహుమతి గెలుపొందడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ జే.రవీందర్ బహుమతి ప్రధానోత్సవం చేసి ప్రకృతి వనరులు కాపాడుకునే అంశాలు నీటిని ఏ విధంగా పరిరక్షించుకోవాలో నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలని మరియు బావులు నదుల పరిరక్షణ గూర్చి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ రేషవేణి మహేష్ పాల్గొన్నారు

# దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

### కన్వెన్షన్ శాతం పెంచాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్?**

నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యా యం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝూ అన్నారు.రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.సందర్భంగా సిపి కిషోర్ జా మాట్లాడుతూ..... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్ బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి .లికోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య మరియు హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన మరియు లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 22 అక్షరం న్యూస్:**

రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 15 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శనివారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం



**రామగిరి,( పెద్దపల్లి జిల్లా) మార్చి 22 అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లులను ప్రవేశ పెట్టిన సందర్భంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు కూడా చిత్రపటానికి శనివారం ఆర్జీ-3 ఐఎన్టీయూసీ ఓసిపి టు ఫిట్ సెక్రెటరీ రామిల్ల మనోహర్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు ,ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ, ఓసిపి టు మేనేజర్ రామారావు, అడిషనల్ మేనేజర్ సంపత్, మహేష్, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కులగలన నిర్వహించడమే గాక అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లులను ప్రవేశపెట్టారన్నారు. బీసీలకు 48 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, , అధికారుల సంఘం ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ చారి, జీఎం కమిటీ మెంబర్ సందెల కుమార్, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్స్, బత్తుల రమేష్, బుద్దె సదానందం, మండల రమేష్, వెంకన్న యాదవ్, సతీష్, బండ సమ్మయ్య, ఐఎన్టీయూసీ కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నీటి వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలి....

### నీటిని పొదుపుగా వినియోగిస్తేనే భవిష్యత్తు తరాలకు మేలు

### ఎన్టీపీసీ ఈ డి చందన్ కుమార్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నీటి వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని పొదుపుగా వినియోగించుకుంటే భావితరాలకు మేలు జరుగుతుందని రామగుండం ఎన్టిపిసి ఈ డి చందన్ కుమార్ సమంత అన్నారు. ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఎన్ టి పి సి లో నీటి వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ నీటి విలువ ఎంతో గొప్పదని మానవ జీవితం పాటు అన్ని రకాల జీవరాశులకు మొక్కలకు చుట్టూ ఉన్న ప్రాంతాలకు నీరు ఎంతో అవసరమని అన్నారు ఇందుకోసం నీటినీ వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలి కోరారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎన్ రవీందర్ మాట్లాడుతూ పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం తో పాటు జరుగుతున్న అడవులు వల్ల వర్షపాతం తగ్గిపోతూ ఏటేటా నీటి కొరత పెరుగుతుందని అన్నారు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయని తెలిపారు , దీనికోసం ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా పొదుపు పాటించాలని అన్నారు, నీటి నిల్వలు పెంచుకుంటేనే భావితరాలకు మేలు జరుగుతుందని అన్నారు, ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఎన్టీపీసీ ఉద్యోగులకు కాంట్రాక్ట్ కార్మికులకు సిఐఎస్ఎఫ్ జవాన్లకు నీటి పొదుపు ప్రాముఖ్యత వినియోగంపై పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి జిఎంలు అలోక్ కుమార్ త్రిపాటి ఏ ఆర్ దాస్ కె సి సింగ్ రాయి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 22 (అక్షరంన్యూస్)**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన నిర్వహిస్తుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ... రైతులకు, యువకులకు, మహిళలకు లాభం చేకూరస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించెందుకు ఉతమిచ్చే దిశగా అన్ని రంగాల శ్రేయస్సు పరమవదిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం అభినందనీయమని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా చేయడమనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం కంటే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో చూపారని, ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపిన ఘనత సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు.



ఆవుల అశోక్, మాజీ పి డి యస్ యూ,
ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు

# భారత దేశం గొప్ప మహా మెదడును కోల్పోయింది..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)
భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పి డి యస్ యూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్ అన్నారు.పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలో పులిపాటిప్రసాద్ కాలేజీ నందు పి డి యస్ యూ పి. వై యల్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి పృథ్వి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి పి డి ఎస్ యూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, పి ఓ బ్లూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ పీడీ ఎస్ యూ, పి వై యల్ జిల్లా ల ప్రధాన కార్యదర్శులు వంగూరి వెంకటేష్, తేలు రాకేష్ లుమాట్లాడుతూ..సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి



వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు రవీందర్, పి డి యస్ యూ డివిజన్. నాయకులు. సందీప్,వెంకటేష్, మాల్సూర్, అఖిల,స్పందన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

## కరాటే తో మానసిక శారీరక దృఢత్వం -విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్





జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఒకినావా కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మరియు విశ్వ భారతి విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో శనివారం విశ్వ భారతి హైస్కూల్లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ జరిగింది. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విశ్వభారతి నవోదయ సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కరాటే బెల్ట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులు తమ విన్యాసాల ద్వారా పేరెంట్స్ ను కరాటే ప్రతినిధులను అబ్బురపరిచారు . తమ విన్యాసాలను నైపుణ్యాలను చూపించి బహుమతులు గెలుచుకున్నారు. బెల్ట్ టెస్ట్ అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ , చెప్యాల కేశవరావు , హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ , కరాటే మాస్టర్ మొండయ్య , ,ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు.బెల్టుల ప్రధాన అనంతరం కరాటే ప్రతినిధులు తల్లిదండ్రులు విద్యార్థులు కరాటే గ్రాండ్ మాస్టర్ బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ అయినటువంటి మొండయ్య గారిని ఘనంగా సన్మానించారుఈ. కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ టీచర్ కావ్య ,బ్లాక్ బెల్ట్ క్రాంతి, అమృత్ మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ లో జారిపడి బాలుడు మృతి..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 22 (అక్షరంన్యూస్)
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీల్లో బీసీ కాలనీ సమీపంలోని వైరా రిజర్వాయర్ ప్రాంతంలో స్నేహితులతో ఆటలాడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి గుంటలో జారి పడి నీటిలో మునిగి బెజ్జం రాజేష్ (9) అనే బాలుడు మృతి చెందాడు వైరా మున్సిపాలిటీ బీసీ కాలనీ చెందిన బెజ్జం భాస్వామి. మేరీ దంపతుల చిన్న కుమారుడు రాజేష్ తన స్నేహితులతో కలిసి కాలనీ పక్కనే ఉన్న వైరా రిజర్వాయర్ సమీపంలో ఆటలాడుతూ నీటి అంచుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారి పడటంతో నీట మునిగి మృతి చెందాడు వెంటనే తోటి స్నేహితులు స్థానికులు కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న బాలుని తల్లిదండ్రులు స్థానికులు నీట మునిగిన బాలుని వెలికి తీశారు బాలుడు ప్రాణాన్ని కాపాడేందుకు ఆసుపత్రికి తరలించిన ఉపయోగం లేకుండా పోయింది మృతి చెందిన చిన్నారి బాలుడు ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు.



# పదవ తరగతి పరీక్షా కేంద్రాల

## వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన...

అడిషనల్ డీసీపీ లా%ఆర్డర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22( అక్షరంన్యూస్)
పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా%ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 97 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బందోబస్తు పరిశీలించేందుకు ఈరోజు నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 %బీఎన్ఎ% అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాపులు ఆయా సమయాలలో మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీ లు, మైకులు, డీజేలతో ఊరేగిం పులు, ధర్నలు, ప్రచారాలు నిర్వహిం చకుండా పోలీస్ పెట్రోలింగ్, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ వుండాలని సూచించారు.



# పవర్ గ్రిడ్ ఉద్యోగ విరమణ చేసిన వారికి నగదు అవార్డు ప్రవేశపెట్టడం అభినందనీయం..

## ఎన్టిపిసి లో కూడా అమలు చేయండి...

## హెచ్ఎంఎస్ ఉపేందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
మన ఎన్ టి పి సి నుండి వేరుపడి, మన ఎన్టిపిసి ఉత్పత్తి చేసే విద్యుత్తును వివిధ రాష్ట్రాలకు సంస్థలకు సరఫరా చేస్తూ లాభాల అర్జిస్తూ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ, ఉద్యోగులకు మంచి జీతభత్యాలు ఇస్తూనే, సంస్థకు సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన వారందరి గౌరవార్థం 1.4.2025 క్యాష్ అవార్డు పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయం అని హెచ్ ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా పిజిసిఐఎల్ సంస్థను హెచ్ఎంఎస్ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాం. మన ఎన్ టి పి సి యాజమాన్యం కూడా ఎన్టిపిసి రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టి ఇంకా మెరుగైన విధంగా క్యాష్ అవార్డు అందజేసి మహారత్న కంపెనీ పేరు ప్రతిష్టలకు తగ్గట్టుగా నిర్ణయం తీసుకోవాలని ఎన్టిపిసి డెమొక్రటిక్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ఎం ఎస్ డిమాండ్ చేస్తున్నది అని ఆయన అన్నారు. ఇలాంటి పథకం కోసం ఇటు సర్వీసులో ఉన్న ఉద్యోగులు రిటైర్డ్ అయిన ఉద్యోగులు సంయుక్తంగా పోరాడాల్సిన అవసరం ఉంది. సమిష్టిగా పోరాడి ఇంతకన్నా మెరుగైన పథకాన్ని మనం సాధిద్దామని సూచిస్తూ మిమ్మల్ని అందరిని ఆలోచించాల్సిందిగా కోరుచున్నాను.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నేడు ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23న పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఎన్టిపిసి జ్యోతి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగసాల రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి కార్యవర్గం తెలిపారు. ఎన్టిపిసి పరిసర ప్రాంతాలైన కృష్ణానగర్ మాతంగి కాలనీ అన్నపూర్ణ కాలనీ కాసిపల్లి గౌతమి నగర్ శాంతినగర్ ఏరియాలోని రెడ్డి కుల బాంధవులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఉదయం 8 గంటలకు అన్నపూర్ణ కాలనీలో ర్యాలీ ప్రారంభమవుతుందని ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టు వద్ద ఉన్న పోచమ్మ గుడి వద్ద ఈ బోనాలు ముగుస్తాయని అన్నారు.

# అంగడి ఆదాయం తగ్గించేందుకే వేలంపాట పాడటం లేదు



టెండర్స్ దారులు సిండికెట్ అయినట్లు స్పష్టంగా కనబడుతుంది..

బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జునరెడ్డి.

హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 22(అక్షరం న్యూస్ )
అంగడి ఆదాయం తగ్గించేందుకే వేలంపాట పాడటం లేదని టెండర్స్ దారులు సిండికెట్ అయినట్లు స్పష్టంగా కనబడుతుందని బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరం లో అంగడి టెండర్ పాల్గొన్న టెండర్స్ దారులు రెండు సార్లు వేలంలో పాల్గొని వేలంపాటపాడకుండా బహిష్కరణ చేయడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు.గతంలో అంగడికి వచ్చిన ఆదాయం కంటే ఎక్కువ రావాల్సి ఉండి కానీ అంగడి టెండర్స్ దారులు సిండికెట్ అయి వేలం పాటలో పాల్గొనకుండా ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుంది.మున్సిపల్ అధికారులు అంగడి టెండర్ పాల్గొనే టెండర్ దారులకు డిపాజిట్ డబ్బులు ఎక్కువ పెంచడంవలన చాలా తక్కువ మంది టెండర్స్ దారులు తగ్గినారు. తక్కువ మంది టెండర్ దారులు ఉండడం వలన ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నట్లు కనబడుతుంది.ఆదాయం తగ్గించడం కోసమే వేలంలో పాల్గొన్నట్లు కనబడుతుంది. అంగడి ఆదాయం తగ్గకుండా చూసే బాధ్యత మున్సిపల్ అధికారులదే చూడాలి. అదేవిధంగా వేలం పాట తేదీని పత్రికల ద్వారా అందరికి తెలియజేయాలనీ కోరారు. హుస్నాబాద్ అంగడి ఆదాయం గతంలో కంటే ఎక్కువ ఆదాయం వచ్చేవిధంగా చూడాలని అధికారులను కోరారు. అంగడి ఆదాయం ఏ మాత్రం తగ్గిన పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం అని తెలియజేశారు.

# ఆటో అండ్ మోటార్ కార్మికుల హక్కులనేత కామ్రేడ్ వి కిరణ్ ప్రథమ వర్ధంతి ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 22 (అక్షరంన్యూస్)
తల్లాడ మండలం నరసరావుపేట గ్రామంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వి కిరణ్ ప్రథమ వర్ధంతి సభ ఆకుతోట సురేష్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్మియా మాట్లాడుతూ కార్మిక హక్కులనేత కామ్రేడ్ కిరణ్ అన్నకు విప్లవ జోహార్లు తెలియజేస్తూ కార్మిక హక్కుల నేతగా మాతృ సంస్థ ఇచ్చిన మిలిటెంట్ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అరెస్టయి జైలుకు వెళ్లారు కార్మికులలో తనదైన ముద్రణ వేశారు కామ్రేడ్ కిరణ్ కార్మికుల హక్కుల కోసం పోరాడుతూనే యావత్తు ప్రజల విముక్తి కోసం పరితపించారు సమ సమాజ స్థాపన కోసం పార్టీ నిర్మాణంలో జిల్లా నాయకుడిగా కూడా ఎదిగినారు అలాంటి కామ్రేడ్ కిరణ్ క్యాన్సర్ మహమ్మారి పొట్టన పెట్టుకున్నది కానీ ఆయన ఆశించిన ఆశయాలు లక్ష్యాల సాధనలో మన సంస్థను ఆటో అండ్ మోటార్ కార్మికుల ను ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యం కామ్రేడ్ కిరణ్ అందించిన పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకొని ఆయన చూపిన పాటలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని అదే కామ్రేడ్ కిరణ్ కు మనం ఇచ్చేటటువంటి నిజమైన నివాళులు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు ఆకుతోట బలరాం రాములు బోడియ సైదులు పాపిరెడ్డి రాంబాబు అఖిల్ చందు ఉపేందర్ సైదులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




# కేతినేని సీతారావమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన...

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 22 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలో 10 వ వార్డునందు మాజీ జడ్పీటీసీ, సోమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతినేని సత్యనారాయణ సతీమణి కేతినేని సీతారావమ్మ ఈ రోజు తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు వారి మరణ వార్త తెలుసుకొని వారి స్వగ్రామానికి చేరుకొని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, దొడ్డ పుల్లయ్య, బోళ్ళ గంగారావు, మద్దినేని రమేష్, పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పెద్దబోయిన లక్ష్మయ్య, కేతినేని అచ్చయ్య, తాళ్ళ వసంతరావు, తెళ్ళూరి వీరయ్య, మేడిశెట్టి కృష్ణ, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# భలే ధర పలికిందిగా

## పాత ట్విట్టర్ పిట్ట ఎంత ధర

సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విటర్ 'పిట్ట' మనందరికీ తెలిసిందేకదా.. ఇప్పుడు సదరు పాత ట్విట్టర్ లోగో అయిన ఈ ఐకానిక్ బ్లూ బర్డ్ వేలం వేశారు. వేలంలో ఈ బుల్లి పిట్ట 35 వేల డాలర్లకు అమ్ముడుపోయింది. 'ఆర్ఆర్ ఆక్షన్' అనే సంస్థ నిర్వహించిన తాజా వేలంపాటలో ఈ ధర వచ్చింది.ప్రస్తుతం ఎక్స్‌గా నడుస్తోన్న ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విటర్ 'పిట్ట' మనందరికీ తెలిసిందేకదా.. ఇప్పుడు సదరు పాత ట్విట్టర్ లోగో అయిన ఈ ఐకానిక్ బ్లూ బర్డ్ వేలం వేశారు. వేలంలో ఈ బుల్లి పిట్ట 35 వేల డాలర్లకు అమ్ముడుపోయింది. 'ఆర్ఆర్ ఆక్షన్' అనే సంస్థ నిర్వహించిన తాజా వేలంపాటలో ఈ ధర వచ్చింది. ఈ ఆక్షన్ లో ఈ నీలం పిట్ట లోగో దాదాపు రూ.30 లక్షలకు అమ్ముడైంది. అయితే వేలంలో దీనిని దక్కించుకున్న వ్యక్తి ఎవరనే వివరాలను ఆయన అభ్యర్థన మేరకు సదరు ఆక్షన్ సంస్థ తెలియపర్చలేదు. అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ట్విట్టర్ హెడ్‌క్వార్టర్ బిల్డింగ్ గోడపై ఇంతకాలం దర్శనమిచ్చిన బ్లూ బర్డ్ లోగో పన్నెండు అడుగుల పొడవు, తొమ్మిది అడుగుల వెడల్పు, 254 కిలోల బరువు ఉండేది. ఇలా ఉండగా, ప్రముఖ కార్ల ఉత్పత్తి సంస్థ అయిన టెస్లా అధినేత, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు సీనియర్ అడ్వైజర్ అయిన ఎలాన్ మస్క్ ట్విట్టర్ ను 2022 అక్టోబర్ లో కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అందుకోసం ఆయన ఒక్కో స్టాక్‌కు 54.20 డాలర్ల చొప్పున మొత్తంగా 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అప్పటి నుంచి ట్విట్టర్ లో ఎలాన్ మస్క్ అనేక మార్పులు తీసుకొచ్చారు. గతంలో ఉన్న బ్లూబర్డ్ లోగోను 'ఎక్స్'తో రీ బ్రాండ్ చేశారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించడమేకాదు, కంటెంట్ విషయంలోనూ అనేక మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు.. ఒకప్పటి ట్విటర్ పాత విలువైన జ్ఞాపకమైన ఐకానిక్ బ్లూబర్డ్ లోగోను అమ్మేశారు.

## యూటర్న్ తీసుకున్న ఎఫ్ఐఐలు.. భారత స్టాక్ మార్కెట్ ఇక పైపైకేనా..



కొన్ని నెలలుగా భారత స్టాక్ మార్కెట్ )ను పాతాళంలోకి నెట్టుకుంటూ వచ్చిన విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. కొన్ని రోజులుగా భారీ అమ్మకాలు, చిన్నా చితకా కొనుగోళ్లు జరుపుకుంటూ వచ్చి ఎఫ్ఐఐలు నిన్న (శుక్రవారం) బిగ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. మార్చి 21న అంటే నిన్న ఏకంగా రూ.7,470 కోట్ల మేర అధిక మొత్తంలో కొనుగోలు చేశారు. ఈ ఏడాదిలో వారి అత్యధిక ఈక్విటీ కొనుగోలు ఇదేనని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఇండియన్ స్టాక్ మార్కెట్ మరింత ర్యాపిడ్ స్పీడ్‌తో దూసుకుపోతుందా? అనే ఆశలు నిన్నటి మార్కెట్ తీరు చూస్తే అర్థమవుతోంది. దీంతో వరసగా ఐదురోజులపాటు బుల్ రన్ చేస్తున్న భారత మార్కెట్లు మరింతగా పుంజుకున్నాయి. ఫలితంగా భారత మార్కెట్లకు రూ.22లక్షల కోట్ల సంపద వచ్చి చేరింది. విదేశీ మదుపర్లు తిరిగి కొనుగోళ్లకు మొగ్గు చూపడం, బ్యాంకింగ్ షేర్ల రాణింపుతో శుక్రవారం సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు ఒక శాతం మేర పెరిగాయి. దీన్ని అదునుగా తీసుకున్న డీఐఐలు డొమెస్టిక్ ఇన్సిట్యూషనల్ ఇన్వెస్టర్స్ అమ్మకాలకు దిగారు. రూ.3,202.26 కోట్ల మేర షేర్లను ఆఫ్ లోడ్ చేశారు. ఫారిన్ ఇన్సిట్యూషనల్ ఇన్వెస్టర్స్ మాత్రం ఇదే ధోరణి కొనసాగిస్తే భారత మార్కెట్లు 'వి' షేప్ రికవరీని చూసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని మార్కెట్ పండితులు అంచనా వేస్తున్నారు.



# బిజినెస్

### పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్..

## ఇక బంగారం కొనగలమా..

బంగారం ధరలు రోజురోజుకూ చుక్కలు చూపిస్తున్నాయి. పసిడి కొనాలంటేనే ప్రజలు బెంతేలెత్తిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికే గోల్డ్ రేటు రికార్డు స్థాయికి చేరుకుని పసిడి ప్రియులకు షాక్ ఇచ్చింది. ఇటీవల జీవిత కాల గరిష్ఠానికి చేరిన బంగారం ధర స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. అయినా గతేడాదితో పోలిస్తే ధర భారీగానే పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లు, ఆర్థిక, భౌగోళిక ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం వంటివి పసిడి రేటును ప్రభావితం చేస్తుంటాయి. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న సంచలన నిర్ణయాలు గోల్డ్ ధరను అమాంతం పెంచేలా చేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు కుప్పకూలిపోతున్నాయి. ఈ భయంతోనే మధుపర్లంతా



సురక్షితమైన పెట్టుబడిగా భావించి పసిడిని కొంటున్నారు. ఈ కారణంగానే దానికి డిమాండ్ అమాంతం పెరిగిపోయి, ధరకు రెక్కలొచ్చాయి.

కాగా, శనివారం (22-03-2025)ప్రకారం.. ఉదయం 06:30 గంటల సమయానికి దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80,557 ఉండగా.. 24 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.87,880గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.80,694 కాగా.. 24 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.88,030గా ఉంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80,823కు చేరుకోగా.. 24 క్యారెట్ల తులం పసిడి రేటు రూ.88,170గా ఉంది.


దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా- రూ.80,593, రూ.87,920
చెన్నై- రూ.80,933, రూ.88,290
బెంగళూరు- రూ.80,758, రూ.88,100
పుణె- రూ.రూ.80,694, రూ.88,030
అహ్మదాబాద్- రూ.80,804, రూ.88,150
భోపాల్- రూ.80,786, రూ.88,130
కోయంబత్తూర్- రూ.80,933, రూ.88,290
పట్నా- రూ.80,648, రూ.87,980
సూరత్- రూ.80,804, రూ.88,150

వెండి ధరలు ఇలా.. ఇక వెండి విషయానికి వస్తే.. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి రూ.97,720 ఉండగా, ముంబైలో రూ.97,890కు చేరుకుంది. అలాగే హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో కేజీ వెండి ధర రూ.98,050 వద్ద కొనసాగుతోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మీ వయసు ప్రకారం రోజుకు ఎన్ని కేలరీలు తినాలో తెలుసా..



ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార పదార్థాల్లోని కేలరీలను ఆచి తూచి లెక్కించుకుని తినడం ఒక్కటే సరిపోదు. ఏ వయసు వారు దానికి తగ్గట్టుగా తప్పనిసరిగా రోజూ ఎన్ని క్యాలరీలు తీసుకోవాలో అంతే తీసుకోవాలి. బరువు అదుపులో ఉంచుకోవాలనే తాపత్రయంతో తగిన మోతాదులో తినకుండా రోజూ కడుపు మాడ్చుకున్నారో.. నిత్యం ఆరోగ్యంగా ఉండేందుకు బరువును అదుపులో ఉంచుకోవడం ఎంత అవసరమో.. రోజూ శరీరానికి సరిపడినంత తినటమూ ఎంతో ముఖ్యం. మనం తినే ఆహారంలో ఏ స్థాయిలో కేలరీలు ఉన్నాయని మనం గమనించుకున్నప్పుడే ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత ఏర్పడుతుంది. అంతే కానీ, చిన్నపిల్లల్లాగా అరకొరగా తింటూ ఆకలి చంపుకున్నారో లేని పోని అనర్థాలు రావడం ఖాయం. వయసు మారేకొద్దీ ప్రతి ఒక్కరూ రోజూవారీ తీసుకోవాల్సిన కేలరీల మోతాదు మారుతుందనే విషయం తప్పక గుర్తుంచుకోండి. ఈ చార్ట్ ఫాలో అయ్యి ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకోండి.ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకునే కేలరీలను కేలరీలు తీసుకోవడం, ఖర్చు చేయడంలో సమతుల్యత పాటించడం చాలా ముఖ్యం. మనం ఖర్చు చేసే దానికంటే ఎక్కువ కేలరీలు తీసుకుంటే అదనపు కొవ్వు నిల్వలు తయారయ్యే ప్రమాదముంది. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. వ్యక్తుల వయస్సు, జెండర్, బరువును బట్టి రోజువారీ కేలరీల అవసరాలు మారుతూ ఉంటాయి. అందువల్ల, డైటీషియన్ సలహా ప్రకారం సమతుల్య ఆహారం ద్వారా కావాల్సినంత కేలరీలు మాత్రమే తీసుకోండి.

కేలరీలు అంటే ఏమిటి..కేలరీలు అంటే ఆహారంలో లభించే శక్తి. మనం తినే ప్రతిదానిలో కేలరీలు ఉంటాయి. ఉదాహరణకు 100 గ్రాముల బియ్యం 156 కేలరీలు,30 గ్రాముల బాదం 169 కేలరీలు, 100 గ్రాముల చీజ్ 282 కేలరీలు కలిగి ఉంటాయి.రోజువారీ కేలరీల అవసరాలను అంచనా వేయడం :డేటా విశ్లేషణ ఆధారంగా జీవనశైలిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు:

నిశ్చల జీవనశైలి : తక్కువ శారీరక శ్రమ కలిగిన వ్యక్తులు అంటే ఎక్కువ సమయం కూర్చుని లేదా పరిమితంగా నడిచేవారు.మధ్యస్థంగా చురుకైన జీవనశైలి: చురుకైన జీవనశైలి జాబితాలో మితంగా నడవడం, తేలికపాటి శారీరక శ్రమ లేదా ఇంటి పనులు చేసేవారు ఉంటారు.చురుకైన జీవనశైలి:అత్యంత చురుకైన జీవనశైలి వర్గానికి చెందిన వారు అధిక స్థాయిలో పనులు చేస్తారు. ఇలాంటి వారు క్రమం తప్పకుండా వ్యాయామం, తరచుగా నడవడం వంటి వాటిని తమ దినచర్యలలో తప్పక భాగం చేసుకుంటారు.

పైన చార్ట్‌లో ఇచ్చిన కేలరీల సిఫార్సులు ఆరోగ్యకరమైన బరువు ఉన్న వ్యక్తులకు వర్తిస్తాయి. ఒకవేళ మీరు బరువు పెరగాలంటే సిఫార్సు చేసిన మొత్తం కంటే అదనంగా 500 కేలరీలు తీసుకోండి. బరువు తగ్గాలంటే సూచించిన మొత్తం కంటే 500 కేలరీలు తక్కువగా తినాలని లక్ష్యంగా పెట్టుకోండి. మీ నిర్దిష్ట అవసరాలు, ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా డైటీషియన్‌ను సంప్రదించి వ్యక్తిగత సలహా పొందేందుకు ప్రయత్నిస్తే మరీ మంచిది.

## ఈ బియ్యంతో చేసిన అన్నం డైలీ తిన్నా బరువు పెరగరు..



అన్నం రోజూ తింటే బరువు పెరుగుతారని డాక్టర్లు తరచూ సూచిస్తుంటారు. అయితే, ఈ రెండు రకాల బియ్యంతో చేసిన అన్నం రోజూ తిన్నా షుగర్ లెవల్ పెరగదు. బరువు కూడా ఈజీగా తగ్గుతారని డైటీషియన్లే చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం.

'వెయిట్ లాస్ విత్ రైస్..' ఇదేంటి విచిత్రంగా ఉందని ఆలోచిస్తున్నారా. అన్నం తింటే బరువు పెరుగుతాం. షుగర్ ఉన్నవారికి ఇంకా డేంజర్ కదా అనుకుంటున్నారా. నిజమే, ఎందుకంటే అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి కాబట్టే ఈ సమస్యలు వస్తాయి. కానీ, ఈ రెండు రకాల బియ్యంతో వండిన అన్నం తింటే పై రెండూ సమస్యలు ఎప్పటికీ రావు సరికదా. సాధారణ బియ్యానికి విరుద్ధంగా ఈ రకమైన బియ్యం తింటే ఊబకాయం, డయాబెటిస్ సమస్యలు పూర్తిగా అదుపులోకి వస్తాయి.

బరువు తగ్గే విషయానికి వస్తే మనలో చాలామంది చేసే మొదటి పని ఆహారంలో అన్నం పరిమాణాన్ని తగ్గించడం. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా పరిస్థితి మారింది. ఎక్కువ శాతం ప్రజలు బరువు తగ్గడానికి క్వినోవా బియ్యాన్ని ఎంచుకుంటున్నారు. ఎందుకంటే క్వినోవా బియ్యంలో అనేక రకాల పోషకాలు కనిపిస్తాయి. ఇవి మీ బరువును నియంత్రించడానికి దోహదపడతాయి.అన్నం తినటం మానేయకుండానే బరువు తగ్గాలని, షుగర్ తగ్గించుకోవాలని మీరు కోరుకుంటే ఇది మీకోసమే. ఈ రకమైన బియ్యం తింటే బరువు పెరగరు. రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోగలరు. అదెలాగో ఇప్పుడు మీకు తెలియజెప్తాం.

వైట్ రైస్ - క్వినోవా.. చాలా మంది తెల్ల బియ్యం తినడానికి ఇష్టపడతారు.కానీ, ఇందులో అధిక గ్లైసెమిక్ ఉంటుంది. ఇదే శరీరంలో చక్కెర పెరిగేందుకు లేదా తగ్గేందుకు ముఖ్యకారణం. కానీ, క్వినోవాలో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్ ఉంటుంది. తెల్ల బియ్యంతో పోలిస్తే ఒక కప్పు క్వినోవా తినడం వల్ల రెండు రెట్లు ఎక్కువ ప్రోటీన్, 5 గ్రాముల కంటే ఎక్కువ ఫైబర్ లభిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇలా ఇది కొలెస్ట్రాల్, చక్కెర స్థాయిలను సులువుగా, త్వరగా తగ్గిస్తుంది.బ్రౌన్ రైస్- క్వినోవా..తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్ మంచిదని మనందరికీ తెలుసు. కానీ క్వినోవా కంటే మెరుగైనది ఏదైనా ఉందా? బ్రౌన్ రైస్‌లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. క్వినోవా లాగే బ్రౌన్ రైస్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే మీరు దీన్ని తక్కువ పరిమాణంలో తిన్నప్పటికీ మీ కడుపు ఎక్కువసేపు నిండిన భావనే ఉంటుంది.

బ్రౌన్ రైస్ - వైట్ రైస్తెల్లబియ్యం, బ్రౌన్ రైస్ రెండూ వేర్వేరు ప్రయోజనాలను కలిగి ఉంటాయి. వడ్లపై ఉండే పొట్టు, ఊక పై పొరలన్నీ తొలగించి తెల్ల బియ్యం తయారు చేస్తారు. కానీ, ఈ పదార్థాలన్నీ బ్రౌన్ రైస్‌లో ఉంటాయి. బ్రౌన్ రైస్ తినడం వల్ల మీ రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే బ్రౌన్ రైస్ ఇంకా క్వినోవా తినండి. ఈ రెండు ఆహారాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.ఏది ఎక్కువ ప్రయోజనకరం.. తెల్ల య్యం తినడం వల్ల ఎటువంటి హాని లేదు. కానీ క్వినోవా, బ్రౌన్ రైస్ పోషకాలపరంగా మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ రెండింటిలోనూ ఫైబర్, ఖనిజాలు అధికంగా ఉంటాయి. అంతేకాకుండా రెండూ గ్లూటెన్ రహితంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలోకి వస్తుంది. ఇది కాకుండా ఇవి జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతాయి.

# సదరన్ క్యాంప్ లో దివ్యాంగులకు అవసరమైన వసతుల కల్పన.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నిర్ధారణ పరీక్షల తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరేట్..
- సదరం క్యాంప్ ఏర్పాట్లపై జిల్లా ప్రధాన ఆసుపత్రి సందర్శించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

సదరం క్యాంప్ నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంప్ ల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయవలసిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి దివ్యాంగులకు అందించే యూ.డి.ఐ.డి. కార్డులు మన రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని, నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని అన్నారు. దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు, త్రాగునీరు, టాయిలెట్స్, ర్యాంప్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. నిర్ధారణ పరీక్షలు అనంతరం ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలను, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డా. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో సాధించాలి... డాక్టర్ కాపా మురళీకృష్ణ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 22 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ దత్త సాయి మందిరంలో శనివారం ఎవరెస్టు శిఖరం అధిరోహించాలని పట్టుదలతో ఉన్న ధర్మ సోతు మోతి కుమార్ కు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం మరియు ట్రావెల్ బ్యాగును వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ మోతి కుమార్ యువకుడిలో ఉన్న పట్టుదలతో పర్వతారోహణ చేసి తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కొండంత పట్టుదల తో ఉన్న యువకుడు సాధించాలని అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన కుమార్ ఆర్థిక స్తోమత లేకపోయినా ఒకటి సాధించాలని తపన దీక్ష పట్టుదలతో పర్వతారోహణ మార్గాన్ని ఎంచు కోవడం అభినందనీయమని అన్నారు దాతలు స్నేహితుల సహకారంతో అనుకున్నది సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాదినేని సునీత వై బుచ్చి రామారావు నూకల ప్రసాదరావు చింతోజు నాగేశ్వరరావు సభ్యులు కట్ల సురేష్ చెరుకూరు శ్రీనివాసరావు కొల్లా రాంబాబు గద్దె నీరజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా సరఫరా నిలిపివేత..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 22 (అక్షరంన్యూస్)

వైరా సబ్ స్టేషన్, మరమ్మతుల దృష్ట్యా వైరా మరియు వైరా సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిసర గ్రామ ప్రాంతంలో ఉదయం 08.00నుండి 12.00

వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ అధికారి పచ్చిగళ్ల.సుందర్ కుమార్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య రైతులు మరియు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

## బీజేపీ నేత రమేష్ కు జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పరామర్శ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం అర్బన్ టౌన్ ఉపాధ్యక్షుడు పడిసబోయిన రమేష్‌ను ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పరామర్శించారు. ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. నెల్లూరి తో పాటు జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ఉపేందర్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, అర్బన్ టౌన్ అధ్యక్షుడు కు మిలి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు మందనపు సుబ్బారావు, తడుపునూరి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిచ్కుంద కేంద్రంలో ప్రభుత్వ ఇఫ్తార్ పార్టీ




మద్నూర్ /మార్చ్ 22 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరుపు నుంచి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ పార్టీ బిచ్కుంద లో నిర్వహించడం జరుగుతుంది. ఈ ఇఫ్తార్ పార్టీకి ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొంటున్నారు. ఆదివారం రోజున బిచ్కుంద కేంద్రంలో క్లాసిక్ ఫంక్షన్ హాల్ మిషన్ కల్లాలి రోడ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారు. ఈ ఇఫ్తార్ పార్టీ బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ డో%శీ%గ్లీ మండలాల ముస్లిం సోదరులు పాల్గొనాలని కోరారు. ఇఫ్తార్ పార్టీ జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పాల్గొని ఉప వాసాలు ఉంటున్న ముస్లిం సోదరులతో ఇఫ్తార్ పార్టీ లో పాల్గొంటారు. ఆదివారం రోజున ఆయా మండలాలు, గ్రామాల నుండి ముస్లిం సోదరులు ఇఫ్తార్ పార్టీలో పాల్గొనాలి. ఇఫ్తార్ పార్టీ సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యక ప్రార్థనల తో ఇఫ్తార్ పార్టీ ప్రారంభం కావడం జరుగుతుంది.

## యువత నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ హబ్..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- యువతకు శిక్షణతో పాటు ఉపాధి అందించేలా కృషి..
- స్కిల్ హబ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

జిల్లాలోని యువత నైపుణ్యతను పెంచేందుకు స్కిల్ హబ్ ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, స్కిల్ హబ్ లో అందించాల్సిన శిక్షణకు విద్యార్థులు, యువత ఎంపిక , మార్గదర్శకాలను నిర్దేశించడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ తర్వాత ఆసక్తి చూపే పిల్లలకు ఆంగ్లంలో మాట్లాడటం, కోడింగ్ లో బేసిక్స్ నేర్పించేందుకు వీలుగా స్కిల్ హబ్ లో కోడింగ్ ల్యాబ్, ఇంగ్లీష్ లెర్నింగ్ యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. క్లాస్ 4 ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికుల పిల్లలకు ఉచితంగా కోర్సులు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై 6 నుంచి 8 వేల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.కోర్సులలో శిక్షణ అందించడంతో పాటు సంబంధిత యువతకు ఉపాధి లభించేలా కూడా మన వంతు సహాయం అందిస్తామని అన్నారు. స్కిల్ హబ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకొనే విధంగా చూడాలని అన్నారు.స్కిల్ హబ్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా అందించగలిగితే విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని, ఆ దిశగా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. సమ్మర్ హాలీడేస్ సందర్భంగా పిల్లలకు కూడా శిక్షణ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.

కోడింగ్, ట్యాలీ, పైథాన్, మైక్రోసాఫ్ట్ , ఆంగ్ల భాష, కమ్యూనికేషన్ స్కిల్స్ లలో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు సర్టిఫికేషన్ అందే దిశగా కోర్సుల రూపకల్పన జరగాలని అన్నారు. స్కిల్ సబ్ లో మంచి నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రెండు వారాల్లో ప్లాస్టిక్ రహితంగా జిల్లా కలెక్టరేట్..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- వచ్చే వారం నుంచి గర్ల్ ప్రైడ్ పర్యటనలను
- జిల్లా అధికారులు చేపట్టాలి..
- ప్రభుత్వ సిబ్బందికి రెండవసారి హెల్త్ చెకప్ నిర్వహణకు ఏర్పాట్లు..
- పరిపాలనకు సంబంధించి వివిధ అంశాలపై
- జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్) రానున్న రెండు వారాల్లో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో లతో కలిసి పరిపాలనకు సంబంధించి వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి వచ్చే వారం నుంచి గర్ల్ ప్రైడ్ పర్యటనలు ప్రారంభం కావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆడపిల్లలు పుట్టిన ఇండ్లకు జిల్లా అధికారులు వెళ్తారని, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ బాక్స్, జిల్లా యంత్రాంగం తరుపున చిన్న సందేశం అందించి రావాలని అన్నారు.ఆడ పిల్లలు పుట్టిన ఇండ్లకు జిల్లా అధికారులు వెళ్లేందుకు వీలుగా షెడ్యూల్ జిల్లా సంక్షేమ అధికారి తయారు చేసి ప్రతి జిల్లా అధికారికి చేర వేయాలని కలెక్టర్ సూచించారు. అమ్మాయిలు ఇంట్లో పుట్టటం అదృష్టం అనే భావన ప్రజలలో వెళ్లేలా ఈ కార్యక్రమం జరగాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం సంబంధించి జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా సందర్శిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. భోజన నాణ్యతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, క్షేత్ర స్థాయి పరిస్థితులపై అధికారుల ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని అన్నారు. 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి రోజు సాయంత్రం జిల్లా అధికారులు విద్యార్థుల ఇంటికి వెళ్లి విద్యార్థి పరీక్షల సన్నద్ధతను గమనించాలని, వారి తల్లితండ్రులతో ఇంటరాక్ట్ అవుతూ విద్యార్థికి నాణ్యమైన ఆహారం అందించడం, ఒత్తిడి లేకుండా ఉండటం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు.

ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ ను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ కాకుండా స్టీల్ వస్తువులు మాత్రమే వాడాలని, అవసరమైన మేర డిష్ వాషర్లు కూడా తెప్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సమావేశాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ లను నిషేధించాలని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్లో పనిచేసే సిబ్బందికి కూడా స్టీల్ బాటిల్స్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి శాఖ నుంచి అవసర మైన బాటిల్స్ వివరాలు అందించాలని అన్నారు. రాబోయే 2 వారాల్లో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.మండలాల్లోని తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో కూడా ప్లాస్టిక్ నివారణకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టరేట్ లో మెడిటేషన్ సెషన్స్ మధ్యాహ్నం పెట్టెందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. ఒత్తిడి లేకుండా వర్కింగ్ వాతావరణం ఉండాలని అన్నారు.రాబోయే 2 వారాల్లో ప్రభుత్వ సిబ్బందికి రెండవసారి హెల్త్ చెక్ అప్ ఉంటుందని అన్నారు. క్రచ్ సెంటర్ లో వేసవి రానున్న దృష్ట్యా ఏసి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ఆసుపత్రి ఎదురుగా వాల్ ఆఫ్ కైండ్ నెస్ ఏర్పాటు చేశామని, జిల్లా అధికారులు కూడా పరిశీలించి, దీనిపై స్టాఫ్ కు సమాచారం అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసిన నెల్లూరి కోటేశ్వరరావు ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావుపార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ పెద్దల ఆశీర్వాదాలను పొందుతున్నారు.

ఈ క్రమంలో, ఆయన తెలంగాణ రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి ఆశీస్సులు పొందారు. అలానే, నెల్లూరి కోటేశ్వరరావు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సన్నె ఉదయ ప్రతాప్ ని కూడా మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసి, జిల్లాలో బీజేపీని మరింత విస్తరించేందుకు నూతన అధ్యక్షుడు ప్రణాళికలను రూపొందిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం అసెంబ్లీ నేతలు, త్రీ టౌన్, టూ టౌన్, ఖమ్మం రూరల్, రఘునాథ పాలెం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# మానవీయ దృక్పథంతో పనిచేసే అధికారి

- శిక్షణా సహాయ కలెక్టర్.....
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వరదల సమయంలో అద్భుతమైన పని తీరు..
- ఖమ్మం జిల్లాలో అద్భుతమైన సేవలు..
- శిక్షణా సహాయ కలెక్టర్ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

విధుల నిర్వహణలో మానవీయ దృక్పథం చూపించే అధికారి శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ వీడ్కోలు, సన్మానసభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రతి ఒక్క సివిల్ సర్వెంట్ 9 నెలల నుంచి 12 నెలల వరకు శిక్షణా కలెక్టర్ గా పని చేస్తారని అన్నారు. సివిల్స్ పరీక్షల్లో ఎంపికైన తర్వాత మొదటి రోజు ట్రైనీ కలెక్టర్ గా వచ్చినప్పుడు తనకు చాలా భయం వేసిందని కలెక్టర్ తన జ్ఞాపకాలను గుర్తు చేశారు.

సెప్టెంబర్ నెలలో భారీ వరదల సమయంలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు సరఫరా చేయడంలో ట్రైనీ కలెక్టర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ట్రైనీ కలెక్టర్ గా మోడల్ అంగన్ వాడి కేంద్రాల ఏర్పాటు, 10 ప్రభుత్వ పాఠశాలల్లో గార్డెనింగ్ ఏర్పాటు, 200 మంది పిల్లలకు ఉపయోగపడేలా కోడింగ్ ల్యాబ్ ఏర్పాటు, లైబ్రరీ నిర్మాణం, మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కంప్యూటర్ల శిక్షణ, ఐఐటీ ల్యాబ్ ఏర్పాటు, పిల్లలకు ఐఐటీ శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రజలతో మమేకమయ్యే తీరు, పిల్లలతో మాట్లాడటం చాలా సార్లు గమనించామని, ప్రజలకు సహాయం చేయాలనే దృక్పథం ట్రైనీ కలెక్టర్ లో అధికంగా ఉందని కలెక్టర్ అన్నారు. వాస్తవిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ నైపుణ్యతతో నిర్ణయాలు తీసుకోవడం చాలా మంచి లక్షణం అని, ట్రైనీ కలెక్టర్ కు ఇది అధికంగా ఉందని అన్నారు.ఖమ్మం జిల్లా ట్రైనీ కలెక్టర్ గా సంవత్సర కాలంలో అద్భుతమైన సేవలు అందించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గురించి ఆలోచించి వారికి అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.

కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూలి ఐఏఎస్ శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ గా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఇందులో భాగంగా మృణాల్ శ్రేష్ట మన జిల్లాకు వచ్చి ట్రైనీ కలెక్టర్ గా పని చేశారని తెలిపారు. పబ్లిక్ లైఫ్ లో పని చేస్తున్నప్పుడు పాటించాల్సిన విధి, విధానాలు శిక్షణ అధికారిగా మనం నేర్చుకుంటామని అన్నారు. ప్రతి అధికారి నూతన అంశాలను రెగ్యులర్ గా నేర్చుకోవాల్సి ఉంటుందని, అప్పుడే మన కెరీయర్ లో మంచి పురోగతి సాధ్యం అవుతుందని అన్నారు. శిక్షణా కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో ఒక పని అప్పగిస్తే నాణ్యతతో ఆ పనిని మృణాల్ శ్రేష్ట పూర్తి చేశారని అన్నారు. అంగన్వాడీ, స్కూల్స్, ఆసుపత్రులలో శిక్షణ కలెక్టర్ గా తీసుకున్న నూతన నిర్ణయాలు సఫలీకృతం అయ్యాయని అన్నారు.

కార్యక్రమంలో లిలిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రజలను అర్థం చేసుకునే విధానం శిక్షణ కలెక్టర్ కు చాలా బాగా ఉందని అన్నారు. ప్రస్తుతం నియమ నిబంధనలతో పాటుగా ప్రజలకు మీరు ఎలా చేయాలో అని ఆలోచన దృక్పథంతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా లిశిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూలి గత ఎనిమిది నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ట్రైనీ కలెక్టర్ గా చేయడం తన అదృష్టమని అన్నారు. పరిపాలనలో మానవ దృక్పథం ఎలా చూపించాలి, ప్రజలతో ఎలా ఇంటరాక్ట్ కావాలి, ప్రభుత్వ అధికారులు సిబ్బంది నుంచి అవసరమైన పని ఎలా చేయించు కోవాలి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పనకు ఎలా కృషి చేయాలి వంటి అనేక అంశాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం ఉన్నతాధికారుల, ప్రభుత్వ సిబ్బంది నుంచి నేర్చుకోవడం జరిగిందని అన్నారు.ఖమ్మం నగరంలో అవసరమైన చోట, బస్ స్టాప్ ల వద్ద ఒక స్త్రీ టీ స్టాల్ ను కూడా ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించే అవకాశం జిల్లా కలెక్టర్ సృష్టించారని అన్నారు. కలెక్టరేట్ లో దివ్యాంగులకు ఉచిత భోజన సౌకర్యం కల్పన వంటి కార్యక్రమాలను మానవీయ కోణంతో అమలు చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని యువతకు కెరియర్ గైడెన్స్ అందించే దిశగా వివిధ కార్యక్రమాలను చేపట్టామని, జిల్లా అధికారులు కూడా ఉత్సాహవంతంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు కెరియర్లో మనకు ఉన్న ఆప్షన్స్ పై అవగాహన కల్పించారని అన్నారు.ఖమ్మం జిల్లాలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి 40 మంది పిల్లలు ఐఐటి ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందారని, ఈ సంఖ్య భవిష్యత్తులో మరింత పెరుగు తుందని అన్నారు. పిల్లలకు ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంచడం కోసం ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనను గైడ్ చేశారని అన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 40 అడుగుల మేర వరద వచ్చిందని, ఆ సమయంలో ఎక్కడా కూడా ఇతరుల మీద ఒత్తిడి పెట్టకుండా రెండు, మూడు రోజులలో సాధారణ పరిస్థితి వచ్చే విధంగా చేశారని అన్నారు. క్రికెట్ క్రీడలో కెప్టెన్ గా ధోని విజయం సాధించినప్పుడు టీం కృషి వల్ల సాధ్యమైందని చెప్పి, ఓటమి చెందినప్పుడు మాత్రం సొంతంగా బాధ్యత తీసుకున్నారని, అదేవిధంగా మన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పనిచేస్తున్నారని తెలిపారు.కలెక్టర్ మార్గదర్శకాలతో ఖమ్మం జిల్లాలో మొదటి స్కిల్ హబ్ ఆవిష్కృతానికి సిద్ధం చేసుకున్నామని అన్నారు. సమయం ఉన్నప్పుడు మోడల్ అంగన్వాడి కేంద్రం, స్కిల్ హబ్ ను సందర్శించాలని ఆయన అధికారులను కోరారు.

టీజీఓ సెక్రటరీ సత్యనారాయణ మాట్లాడుతూ, రఘునాథపాలెం మండలంలో ఎన్నికల సమయంలో ఎంసిసి నిర్వహణ పర్యవేక్షణలో కలిసి పనిచేయడం చాలా మంచి అనుభవం అని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో ఓపికతో ఇంటరాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని అన్నారు.జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ,లి రఘునాథపాలెం మండలంలో గ్రామ పంచాయతీలు పాలన అంశంలో రెగ్యులర్ గా తనిఖీలు చేసి మంచి పారిశుధ్యం ఉండేలా పర్యవేక్షించారని అన్నారు.అనంతరం శిక్షణ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, ఉన్నతాధికారులు సన్మానించారు.

ఈ వీడ్కోలు సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీటిని నిల్వ చేయడం సామాజిక బాధ్యత..

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ , డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**జగన్నాధపురంలో అవగాహనా సదస్సులో కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి పాల్గొన్న కొత్వాల..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

నీటిని పొదుపుగా వాడుకుంటూ, నిల్వ చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ప్రపంచ నీటి దినోత్సవం శనివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదికలో భూగర్భ జలాల వినియోగం, నిర్వాహణ, పెంపుదలపై వివిధ శాఖల అధికారులతో కలిసి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిధిగా పాల్గొనగా, కొత్వాల మరో అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆదర్శ రైతులను శాలువా, బొకేలతో సన్మానించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కొత్వాలను నిర్వాహకులు సన్మానించారు.


ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నీరు జీవకోటికి ఆధారమని అన్నారు. ఇంటి ప్రాంగణంలో, ఉద్యానవనాలలో, రోడ్ ప్రక్కన రీఛార్జి గుంతలు, సేద్యపు గుంతలు, కందకాలు నిర్మించాలన్నారు. ఎండిపోయిన బావులు, బోరుబావులలో వర్షపు నీటిని మళ్లించాలని కొత్వాల అన్నారు. అవగాహన సదస్సులో అధికారులు సూచించిన విధంగా నీటిని కాపాడుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ %ఽ% అదనపు

కలెక్టర్ విద్యా చందన, గ్రౌండ్ వాటర్ డిడి రమేష్, జిల్లా వ్యవసాయ శాఖా అధికారి బాబురావు, డిపిఓ చంద్రమౌళి, ఆ డబ్ల్యు ఎస్ ఈఈ తిరుమలేశు, తహసీల్దార్ వివేక్, పాల్వంచ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ములకలపల్లి

ఎంపీడీవో రేవతి, వ్యవసాయ శాఖ ఏడిఏ నర్సింహారావు, ఇరిగియేషన్ డిఈ రాణి, ఐటిసి చీఫ్ మేనేజర్ చంగల్ రావు, సిడిపిఓ లక్ష్మి ప్రసన్న, ఎంపీ ఓ నారాయణ,

ఏఈ శంభో శంకర్, ఏపీఓ పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబు, ఏఐడి ఎన్ ఐడిఎన్ జిఓ హరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సాయి రామ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, బండ్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.





## బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోలింగ్ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బందితో వీడియో కాన్ఫెరెన్స్.. ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 22/అక్షరం న్యూస్ –

శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ విధులు నిర్వర్తించే సిబ్బందితో ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ప్రాంతంలో రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 ఫోన్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ తమ విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని తెలిపారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ శ్రీనివాస్ మరియు ఐటీ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు..పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్చుచేసి.. వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి,రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని తెలిపారు.ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు.

కార్యక్రమంలో ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పని కోరు వారందరూ పనులకు హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 22/అక్షరం న్యూస్ –

జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులకు పని కోరే ప్రతి ఒక్కరు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్న పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేయడానికి గాను, పని కొరకు చూసే ప్రతి కూలి హాజరుకావాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం పనికోరు వారందరూ 23-03-2025 నుండి 29-03-2025 వరకు వారం రోజులు వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు మరియు ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్నందున పనులు పూర్తి చేసేందుకు పెద్ద ఎత్తున కూలీలు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ప్రతి వ్యవసాయ భూమిలో ఫామ్ పౌండ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట..

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల..
- కొత్వాల నాయకత్వంలో రేవంత్ రెడ్డి, భట్టి, తుమ్మల, పొంగులేటి ల ఫ్లెక్సీకి పాలాభిషేకం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనీ, రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో 305000 రూపాయల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతాంగానికి పెద్దపీట వేయడాన్ని హర్షిస్తూ శనివారం పాల్వంచ మండలం జగన్నాధపురం లో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి 24439 కోట్లు, నీటిపారుదలకు 23373 కోట్లు, రైతుభరోసాకు 18000 కోట్లు కేటాయించడం పట్ల పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో

రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని, రెండు లక్షలు ఒకే దఫా రుణమాఫీ, రైతులు పండించిన సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్, ఎకరానికి 12 వేల రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలకు రాష్ట్ర రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని కొత్వాల తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మాలోత్ నందా నాయక్, ఆర్ టిఏ మెంబెర్ బాదార్ల జోషి కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ, బానోత్ బాలాజీ, కాపర్తి వెంకటాచారి, దార చిరంజీవి, వుండేటి శాంతివర్ధన్, డిష్ నాగేశ్వరరావు, జాటోత్ లక్ష్మణ్, చిన్న రాములు, ధర్మపురి ప్రసాద్, బానోత్ కుమార్, జె ప్రసాద్, మాలు భరత్, ఎం వీరభద్రం, తోట రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్



సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న స్టార్ నటుడు శివరాజ్‌కుమార్



కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నాడు. తన సతీమణితో కలిసి నేడు ఉదయం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న శివరాజ్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక శివరాజ్ కుమార్‌ని చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇటీవల క్యాన్సర్ నుంచి కోలుకున్న శివన్న మళ్లీ సినిమా షూటింగ్‌లలో పాల్గోంటున్నాడు. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ నటిస్తున్న 'ఆర్‌సీ 16' ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. జాన్వీ కపూర్ ఇందులో కథనాయికగా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

## సమంత ఓటీటీలకే పరిమితమా..?



సోషల్ మీడియాలో నాన్ స్టాప్‌గా ట్రెండ్ అవుతోంది సమంత పేరు. ఇంత సడన్‌గా ఇప్పుడు ట్రెండింగ్‌లో ఎందుకున్నట్టు అని ఆరా తీస్తే ఆసక్తికరమైన విషయాలే బయటపడ్డాయి. అందులోనూ సమంత వారందరికీ థాంక్స్ చెప్పిన విషయాన్ని ఇష్టంగా షేర్ చేస్తున్నారు నెటిజన్లు. ఇంతకీ సామ్ థాంక్స్ ఎందుకు చెప్పినట్టు? చూసేద్దాం పదండి... సిటాడెల్ హనీ బన్నీని పూర్తి చేయడమే నేనందుకున్న పెద్ద అవార్డు అని ఓపెన్ అయ్యారు సామ్. సిటాడెల్ షూట్‌లో ఎన్నో సార్లు స్పృహ తప్పి పడిపోయిన విషయాన్ని మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుం టున్నారు సూపర్‌లేటివ్ లేడీ సమంత. సిటాడెల్ సమయంలో తన సహనాన్ని తానే మెచ్చుకున్నట్టు చెప్పారు.

# నిహారిక పాదాలకు ఏమైంది..?

### నిహారిక పోస్ట్ చూసిన నెటిజన్ల ప్రశ్నలు

దాదాపు డజను మంది హీరోలున్న మెగా కాంపౌండ్ నుంచి సోలో హీరోయిన్‌గా వచ్చిన అందాల ముద్దుగుమ్మ నిహారిక. యాంకర్‌గా పరిచయమై ఆ తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులని పలకరించింది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్‌గా మారిన నిహారిక ఆ తర్వాత పలు సినిమాలు చేయగా, ఏ ఒక్క సినిమా కూడా మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో నిహారిక హీరోయిన్ గా కాకుండా నిర్మాణ రంగం వైపు వేసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా నిలిచారు. మంచి కంటెంట్‌తో , తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేస్తూ హిట్లు కొడుతూ విమర్శల ప్రశంసలు దక్కించుకుంటుంది. నిహారిక ముద్దపప్పు అవకాయ్, నాన్న కూచి, మ్యాడ్ హౌస్ , ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హాలో వరల్డ్, బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌లు నిర్మించి మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది కమిటీ కుర్రోళు అనే సినిమాను నిర్మించారు. రూ. 10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లు రాబట్టి తొలి ప్రయత్నంలోనే నిహారిక నిర్మాతగా మంచి సక్సెస్ దక్కేలా చేసింది. ఇక ప్రస్తుతం వాట్ ది ఫిష్ అనే సినిమాను నిర్మిస్తున్నారు నిహారిక కొణిదెల. ఇక ఈ అమ్మడు నిర్మాతగా రాణిస్తూనే హీరోయిన్‌గాను మంచి హిట్ కోసం ప్రయత్నిస్తుంది. మలయాళ మూవీ మద్రాస్ కారన్‌లో నిహారిక హీరోయిన్‌గా నటించగా, ఈ చిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్న నిహారిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకి సంబంధించిన విషయాలని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో రిజల్ట్ ఆఫ్ గ్రేస్ క్లాస్..థ్యాంక్యూ అంటూ శరన్ జిత్ కౌర్‌ని ట్యాగ్ చేసింది. అలానే తన కాళ్లపై మచ్చలతో ఉన్న పిక్ కూడా షేర్ చేసింది. అంటే నాట్యం నేర్చుకునే క్రమంలో నిహారిక గజ్జలు కట్టుకోవడం వలన తన పాదాలు ఇలా అయినట్టు నిహారిక తన పోస్ట్ ద్వారా వెల్లడించినట్టు అర్థమవుతుంది. ఈ పిక్ చూసిన నెటిజన్స్ జాగ్రత్త, టేక్ కేర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.








# బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన మెట్రో...

### ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల

బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలు పెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకోచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ. 1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకోచ్చింది.






# సమంతపై వేణుస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు

వేణు స్వామి.. పెద్దగా పరిచయం చేయాల్సిన పనిలేని పేరు ఇది. సినిమా సెలబ్రెటీల జాతకాలు చెప్పడం, రాజకీయనాయకుల జాతకాలు చెప్పడంతో చాలా పాపులర్ అయ్యారు ఈయన. సెలబ్రెటీలు జాతకాలు చెప్పడంతో ఆయన సోషల్ మీడియాలో బాగా ట్రోల్ అయ్యాడు. ఇకపై సెలబ్రిటీల జాతకాలను చెప్పనంటూ కొన్ని నెలల క్రితం సంచలన ప్రకటన చేసిన వేణు స్వామీ.. మొన్నామధ్య నాగ చైతన్య-శోభిత ధూళిపాళ్ల వైవాహిక బంధంపై జోస్యం చెప్పారు. దీంతో అక్కినేని అభిమానులు గురూజీ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జర్నలిస్టు సంఘాలు కూడా స్వామీజీ పై ఫైర్ అయ్యాయి. ఇప్పటికే ఎన్నో వివాదాల్లో చిక్కుకున్న వేణు స్వామి ఇప్పుడు మరోసారి వివాదాస్పద కామెంట్స్ చేశాడు. తాజాగా వేణు స్వామికి సంబంధించిన ఓ ఆడియో లీక్ అయ్యింది. ఆ వీడియోలో మరోసారి ఆయన టాలీవుడ్ సెలబ్రెటీల పై షాకింగ్ కామెంట్స్ చేశారు. విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత గురించి మరోసారి ఆయన నోరు పారేసుకున్నాడు. సినిమా వాళ్లు ముగ్గురు త్వరలోనే చనిపోతారు. వారిలో ఓ హీరో, ఓ హీరోయిన్ కూడా ఉన్నారు అంటూ వివాస్పద కామెంట్స్ చేసింది. వాళ్లలో విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత ఉంటారు అని చెప్పుకొచ్చాడు. శాస్త్రం ప్రకారం సమంత, విజయ్ దేవరకొండలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకోవడం ఖాయం.. ఈ విషయం బయటికి రావడానికి టైం పడుతుంది అంటూ నోటికొచ్చినట్టు వాగాడు. అలాగే ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ కు ఒళ్లంతా గాయాలే ఆ విషయం ఎవరికి చెప్పడం లేదు. అందుకే రాజా సాబ్ సినిమా రిలీజ్ ను పోస్ట్ పోన్ చేసుకుంటూ వస్తున్నారు అంటూ చెప్పుకొచ్చాడు. దాంతో ఈ వీడియో సోషల్ మీడియాతో పాటు సినీ సర్కిల్స్ లోనూ హాట్ టాపిక్ గా మారింది. దాంతో నెటిజన్స్ వేణు స్వామిపై మండిపడుతున్నారు.





# క్రీడోదయం

# బుమ్రాపై బెన్ డకెట్ వివాదాస్పద వ్యాఖ్యలు

### నెటిజన్ల నుంచి గట్టినగా తగిలిన సెగ

### ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్ చేసిన బెన్ డకెట్



భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరుపారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్‌కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్? (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేడు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్ స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడించాల్సిన జట్టు. మనం ఓడించగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్?లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. 'నేను బుమ్రా బౌలింగ్‌లో పరుగులు చేస్తానని ఎప్పుడూ చెప్పలేదు. ఊహాగానాలకు ముందు ఆర్టికల్ చదవండి' క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ సోషల్ మీడియాలో కామెంట్లు ఆగలేదు. చివరికి అతడు తన అకౌంట్‌ని డీయాక్టివేట్ చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్నుకి గాయమైంది. దీంతో ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అలానే 2025 %ఖూా% ప్రారంభంలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే బుమ్రా ముంబయి ఇండియన్స్ జట్టులో చేరగలడు.

# అనూహ్యంగా ఆర్సీబీలోకి వచ్చా

### విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి అందరికీ తెలిసిందే. చాలా రికార్డులను తన ఖాతాలో వేసుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నాడు. ఇక ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున ఈ ఏడాదితో కలిపి వరుసగా 18 సీజన్లు ఆడబోతున్నాడు. లీగ్ లో విరాట్ మినహా మరే క్రికెటర్ ఇంతకాలం ఒకే జట్టు తరపున ఆడిన దాఖలా లేదు. అయితే నిజానికి విరాట్‌ను 2008 ఐపీఎల్ వేలంలో ఢిల్లీ డేర్ డెవిల్స్ (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) కొనుగోలు చేయాల్సింది. అయితే వారి లెక్కలు తప్పడంతో విరాట్ లాంటి బ్యాటర్‌ను మిస్ చేసుకున్నారు. అప్పుడున్న పరిస్థితుల్లో కోహ్లీ కంటే ఒక పేసరే మిన్న అని ఢిల్లీ ఆలోచించడంతో ఆర్సీబీ చెంతకు కోహ్లీ చేరాడు. అప్పుడు జరిగిన విషయాలను తాజాగా కోహ్లీ గుర్తు చేసుకున్నాడు. 2008 అండర్ -19 వన్డే ప్రపంచకప్ ముగిశాక, తనపై ఢిల్లీకి ఆసక్తి ఉందని తెలిసిందని, తనను వాళ్లు పిక్ చేస్తారని భావించినట్లు కోహ్లీ తెలిపాడు. అయితే అనూహ్యంగా తాను ఆర్సీబీకి వచ్చానని కోహ్లీ చెప్పుకొచ్చాడు. అండర్-19 ప్రపంచకప్ కప్ ముగిశాక ఇందులో పాల్గొన్న ఆటగాళ్ల కోసం ప్రత్యేకంగా వేలం నిర్వహించారు. అయితే ఢిల్లీ తొలుత తన వైపు ఆసక్తి చూపించినా, అప్పుడున్న పరిస్థితుల్లో పేసర్ ప్రదీప్ సాంగ్వాన్ వైపు ఫోకస్ పెట్టారని చెప్పుకొచ్చాడు. ఎందుకంటే అప్పటికే వాళ్ల బ్యాటింగ్ టీమ్ లో వీరేంద్ర సెహ్వాగ్, శిఖర్ ధావన్, గౌతం గంభీర్, దినేశ్ కార్తీక్, మనోజ్ తివారీ లాంటి దేశీ ప్లేయర్లతోపాటు తిలకరత్నే దిల్షాన్, ఏబీ డివిలియర్స్ వంటి ఇంటర్నేషనల్ స్టార్లు ఉన్నారని అందుకే వారికి పెద్దగా బ్యాటర్ అవసరం పడలేదని కోహ్లీ విశ్లేషించాడు. అందుకే ఆ టోర్నీలో సత్తా చాటిన సాంగ్వాన్ ను తీసుకుని, బౌలింగ్ ను పటిష్ట పరుచుకున్నాడని తెలిపాడు. ఐపీఎల్లో వరుసగా 18వ ఏడాది ఆర్సీబీ తరపున కోహ్లీ పాల్గొవడం విశేషం. అయితే తొలుత తను ఒకలా భావిస్తే, డెస్టినీ మరోలా చేసిందని కోహ్లీ తెలిపాడు. అయినా ఆటను ఆస్వాదించడం ఎప్పుడు కొనసాగించానని పేర్కొన్నాడు. ఢిల్లీకి చెందిన కోహ్లీని ఢిల్లీ జట్టు తీసుకుంటుందని అప్పట్లో భావించినా, వివిధ సమీకరణాలతో ఆర్సీబీలోకి వచ్చి చేరాడు. ఆ తర్వాత తన సత్తా చాటడంతో ఆర్సీబీ పెర్మినెంట్ మెంబర్ గా మారిపోయాడు. ఇక ఐపీఎల్ 2025 శనివారం నుంచి ప్రారంభమవుతోంది. స్టార్టింగ్ మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ తో ఆర్సీబీ ఢీకొననుంది. మూడుసార్లు ఫైనల్స్ కు చేరినా, రన్నరప్ తోనే సంతృప్తి పడినా ఆర్సీబీ, ఈ సీజన్ లో కప్పు గెలవాలని తహతహలాడుతోంది. మరోవైపు గతేడాది టీ20లకు కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఈ ఏడాది ఐపీఎల్లో తను ఎలా ఆడతాడో అనే దానిపై అందరి ఫోకస్ నిలిచింది. అంతర్జాతీయంగా ఎన్నో టోర్నీలు సాధించినా, ఐపీఎల్ టైటిల్ మాత్రం విరాట్ కోహ్లీ జీవితంలో వెలితిగా నిలిచి పోయింది.

# బస్సు వెనుక పరిగెత్తిన రహానే

కోల్‌కతా నైట్ రైడర్స్, రజత్ పాటిదార్ కెప్టెన్సీలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ తో నేటి నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుంది. దీనికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) కెప్టెన్ అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అజింక్య రహానే విషయంలో ఏదో జరుగుతోంది.. తను చేతిలో బ్యాట్ పట్టుకుని బస్ వెనుక పరిగెడుతూ కనిపించాడు. అజింక్య రహానె వీడియో చూసిన తర్వాత తప్పకుండా నవ్వు ఆపుకోలేరు. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ చేతిలో బ్యాట్ పట్టుకుని జట్టు బస్సు వెనుక పరిగెత్తాల్సి వచ్చింది. ఈడెన్ గార్డెన్స్‌లో ప్రాక్టీస్ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళు హోటల్‌కు తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైంది. జట్టు బస్సు దాని కెప్టెన్ అజింక్య రహానె లేకుండా బయలుదేరడం ప్రారంభించింది. దీని తరువాత అజింక్య రహానే చేతిలో బ్యాట్‌తో పరిగెడుతూ కనిపిస్తాడు. అయితే, అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన తర్వాత, అభిమానులు తమ నవ్వును ఆపుకోలేకపోతున్నారు. ఈ వీడియో చూసిన తర్వాత నెటిజన్ల కామెంట్లతో కామెంట్ బాక్స్ నిండిపోయింది. ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్ ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) మధ్య జరుగుతుంది. రెండు జట్లు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనున్నాయి. గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ గెలిచింది. అందువల్ల, ఈసారి అజింక్య రహానె కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌గా ఆడుతుంది. గత సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. అయితే, ఈసారి కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఛాంపియన్‌గా మార్చే బాధ్యత అజింక్య రహానెపై ఉంటుంది.

# సూపర్ ఓవర్‌కు కొత్త రూల్స్

2025 కోసం కొత్త సూపర్ ఓవర్ నియమాలను విడుదల చేసింది, ఇందులో ప్రధాన మార్పుగా టై మ్యాచ్‌లకు ఇకపై పరిమితి ఉండదు. విజేత తేలే వరకు ఎన్ని సూపర్ ఓవర్లు అయినా కొనసాగుతాయి, అయితే మ్యాచ్ ముగిసిన ఒక గంటలోపు ఫలితం రావాల్సిందే. కొత్త మార్గదర్శకాలు సూపర్ ఓవర్ ప్రారంభ సమయం, వికెట్ నిబంధనలు, వాతావరణ మార్పులను స్పష్టంగా నిర్వచించాయి. ఈ కొత్త రూల్స్ మ్యాచ్‌ల ఉత్కంఠను మరింత పెంచే అవకాశమున్నాయని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక్క బంతి కూడా పడకముందే, కొత్త సీజన్ గురించి క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరుకుంది. బీసిసిఐ ఈ సీజన్‌కు ముందుగా కొత్త సూపర్ ఓవర్ నిబంధనలను విడుదల చేయడం గమనార్హం. ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ నియంత్రణ మండలి అన్ని ఫ్రాంచైజీల కెప్టెన్ల సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో సూపర్ ఓవర్ గురించి కొన్ని కీలక మార్పులను చర్చించి, అధికారికంగా అమలు చేయాలని నిర్ణయించారు. క్రిక్‌బజ్ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఇప్పుడు మ్యాచ్ టై అయినప్పుడు సూపర్ ఓవర్లకు పరిమితి ఉండదు. విజేతను తేలే వరకు ఎన్ని సూపర్ ఓవర్లు అయినా కొనసాగుతాయి. నమ్ముతున్న ప్రకారం, ఒక గంటలోపు టై బ్రేక్ అవుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కొత్త నియమాన్ని కెప్టెన్లతో మేక్ %ఴ% గ్రీట్ సెషన్‌లో చర్చించినట్లు వెల్లడించారు. విడుదల చేసిన మార్గదర్శకాల్లో సూపర్ ఓవర్ వ్యవహారం మరింత క్లియర్‌గా చెప్పబడింది: ఒక గంట పరిమితి %-% ప్రధాన మ్యాచ్ ముగిసిన ఒక గంటలోపు విజేత తేల్చాలి. మ్యాచ్ ముగిసిన 10 నిమిషాల్లోపు మొదటి సూపర్ ఓవర్ ప్రారంభం కావాలి. మొదటి సూపర్ ఓవర్ కూడా టై అయితే, 5 నిమిషాల్లోపు రెండో సూపర్ ఓవర్ ప్రారంభించాలి. ఇదే విధంగా, విజేత తేలే వరకు ప్రతి సూపర్ ఓవర్ మధ్య 5 నిమిషాల గడువు ఉంటుంది. ప్రతి జట్టు ఒక్క ఓవర్ (6 బంతులు) మాత్రమే ఆడుతుంది. ఎన్ని వికెట్లు కోల్పోయినా, ఎక్కువ పరుగులు చేసిన జట్టే గెలుస్తుంది. ఒక జట్టు ఒకే ఓవర్లో రెండు వికెట్లు కోల్పోతే, వారి సూపర్ ఓవర్ ఇన్నింగ్స్ వెంటనే ముగుస్తుంది. వర్షం, చెదిరిన వాతావరణం వంటివి ఉంటే మ్యాచ్ రిఫరీ నిర్ణయించిన సమయానికి సూపర్ ఓవర్ జరగాలి. అసలు మ్యాచ్ ముగిసిన 10 నిమిషాల తర్వాత సూపర్ ఓవర్ తప్పనిసరిగా మొదలవాలి. సూపర్ ఓవర్ ఆలస్యమైనా లేదా అంతరాయాలు వచ్చినా, అదనపు సమయం కేటాయించబడుతుంది. సాధారణంగా అదే పిచ్‌లో సూపర్ ఓవర్ జరగాలి. అంపైర్లు పిచ్ అనుకూలంగా లేదని భావిస్తే తప్ప, కొత్త పిచ్‌పై సూపర్ ఓవర్ జరపరు. గత సీజన్లలో కొన్ని మ్యాచ్‌లు టై అయిన తర్వాత సూపర్ ఓవర్ల పరిమితి ఉండడం, ప్రేక్షకుల్లో కొంత గందరగోళానికి దారి తీసింది. కొన్ని సందర్భాల్లో వాతావరణం, సమయ సమస్యల కారణంగా విజేతను నెట్ రన్‌రేట్ ద్వారా నిర్ణయించాల్సి వచ్చింది. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని, ఈ కొత్త మార్గదర్శకాలను తీసుకువచ్చింది. ఇప్పుడు 2025లో, విజేత తేలే వరకు సూపర్ ఓవర్లు జరుగుతాయి, దీని వల్ల మ్యాచ్‌ల ఉత్కంఠ మరింత పెరుగుతుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు కెప్టెన్లు, కోచ్‌లు మరియు ఆటగాళ్లు ఈ మార్పులను స్వాగతించారు.



## మారెళ్ళ శ్రీ రామకృష్ణ జన్మదిన వేడుకలు..






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ మార్చి 22 (అక్షరంన్యూస్) తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత మల్లికార్జునరావు దంపతుల తనయుడు మారెళ్ళ శ్రీరామకృష్ణ జన్మదిన వేడుకలు శనివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. శ్రీరామకృష్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు. మాజీ ఎంపిటిసి జోసెఫ్, ఎల్లంకి వెంకటయ్య మారెళ్ల వెంకటయ్య, కోటేశ్వరరావు బొంతు వేణు, రాకేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుకి రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలి పరామర్శ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 22: జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డిని మండలంలోని ఇబ్రహీం పూర్ గ్రామంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు ఓయు బాల లక్ష్మి శనివారం పరామర్శించారు. ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి తండ్రి లింగాల నరసింహా రెడ్డి రెండు రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. కార్యక్రమంలో లింగాల సతీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యకుడు లోక్కుంట్ల ప్రవీణ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యకుడు సిలివేరు అబిగౌడ్, గౌరిగె ఇస్తారి. రచ్చ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ భూపాల్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఉమామహేశ్వరి రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 22/ అక్షరం న్యూస్ : రంగారెడ్డి రూరల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా పంతంగి రాజభూపాల్ నియమితులు కావడం సంతోషకర విషయం అని ఆ పార్టీ సీనియర్ నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి అన్నారు. ఈ మేరకు అధ్యక్షునిగా నియమితులైన రాజ్ భూపాల్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. గత బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. అందుకే బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని తెలిపారు. ఈ మేరకు జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలని తెలిపారు. రాజ్ భూపాల్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు. రాజ్ భూపాల్ ను కలిసిన వారి లో దీప, శ్రీలత ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 22/ అక్షరం న్యూస్ : పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ నెమలి నగర్ కు చెందిన బ్రహ్మయ్య చారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. కాగా అతడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో వైద్య ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.34 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు చెక్కును బ్రహ్మయ్య చారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని అన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. స్థానికంగా ఎంతో మంది ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్లు అందించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, కౌన్సిలర్స్ కొంగంద లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609